KSR02B158 C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఫిబ్రవరి 26, 2017
స్నేహ

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం

రాజకీయ వంశవృక్షాలు

తమవనే కథలు

శ్రద్ధాకపూర్

దీపికా

బాలీవుడ్‌లో గతేడాది బయోపిక్ ఫార్ములా హీరోయిన్లకు మంచి సక్సెస్ రేట్‌నిచ్చింది. కానీ ఈ చిత్రాల్లో కంగనా, సోనాక్షి, విద్యాబాలన్ లాంటి స్టార్ హీరోయిన్లకి మాత్రం చాన్స్ రాలేదు. ఈ ఏడాది మాత్రం వీరికి మహిళా ప్రాధాన్య పాత్రల్లో నటించే అవకాశం వచ్చింది. కొందరికి ఉన్న అవకాశం పోయి మరో మంచి అవకాశం వస్తే మరికొందరికి ప్రాజెక్టులు ఫైనల్ అయ్యాయి. ముంబై డాన్ దావూద్ ఇబ్రహీమ్ చెల్లెలు హసీనా పార్కర్ కథాంశంతో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'హసీనా (ది క్వీన్ ఆఫ్ ముంబయ్)' . మొదట ఈ పాత్రకి సోనాక్షీని అనుకున్నా దర్శకులు అపూర్వ లాఖియా శ్రద్ధాకపూర్‌ని ఎంపిక చేశారట. ఇది శ్రద్ధాకి ఛాలెంజింగ్ రోల్ అంటున్నారు సినీ ప్రముఖులు. ఈ ఏడాది జాతీయస్థాయి అవార్డు గ్రహీత దర్శకుడు హన్సల్ మెహతా దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సిమ్రన్'లో ప్రధాన పాత్ర పోషిస్తోంది కంగనా.

విద్యాబాలన్

'నూర్' చిత్రంలో సోనాక్షి అసలైన ముంబైకర్‌గా కనిపించనుంటే సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వంలో రానున్న భారీబడ్జెట్ చిత్రం 'పద్మావతి'లో అవకాశం దక్కించుకుంది దీపికా. తాప్సీకి బాలీవుడ్‌లో మంచి గుర్తింపునిచ్చిన చిత్రం 'బేబీ'. ఈ సినిమాలో తాప్సీ అండర్ కవర్ ఏజెంట్‌గా ఎందుకు మారిందో తెలుసుకోవాలంటే 'నామ్ షబానా' రిలీజ్ కోసం ఎదురుచూడాల్సిందే. విద్యా బాలన్ ఆర్జే సులోచనగా 'తుమ్హారీ సులు' చిత్రం ద్వారా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే కాదు దేశ విభజన నేపథ్యంలో ఓ పవర్‌ఫుల్ కథాంశంతో తెరకెక్కుతున్న 'బేగంజాన్'లోను ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది.

సోనాక్షి

కంగనా

తాప్సీ

ENTERED
KSR02B158



ఛిద్రం ఓ కళే

ప్రకృతిని ఒక్కొక్కరు ఒక్కోలా చూస్తుంటారు. కానీ జహా హదీద్ చూసే తీరు విభిన్నంగా అంతా ఛిద్రమవుతున్నట్టు చిత్రంగా ఉంటుంది. ఆమె ప్రపంచాన్ని 89 డిగ్రీల కోణంలో చూసింది. ప్రపంచ నిర్మాణం చిన్న చిన్న ముక్కలుగా పేలిపోతున్న భ్రమను కలిగిస్తుంది ఆమె డిజైన్. బ్రిటన్‌లో నివసించిన ఇరాకీ ఆర్కిటెక్చర్‌గా తనకు తాను పరిచయం చేసుకునే జహా హదీద్ భవన నిర్మాణ కళలో తన శైలి బ్లూప్రింట్‌ను అధ్యయనానికి వదిలివెళ్లారు. ఆర్కిటెక్చర్‌లో అంతర్జాతీయ దిగ్గజాలలో ఒకరైన జహా.. ప్రిట్జ్కర్, స్టెర్లింగ్ బహుమతుల్ని అందుకున్న తొలి మహిళ.

విపక్షను ఛిద్రం చేస్తూ తన జీవితాన్ని డిజైన్ చేసుకున్నారు జహా హదీద్ ఆఫ్ఘన్ సమాజంలో, ఆర్కిటెక్చర్ రంగంలో మహిళగా. 1950 అక్టోబర్ 31న ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో ఓ ఉన్నత కుటుంబంలో జన్మించారు. జహా 1960లో ఇంగ్లాండు, స్విట్జర్‌ల్యాండ్‌లో ఉన్న బోర్డింగ్ స్కూళ్లల్లో చదివారు.అవివాహితురాలైన జహా బీరుట్ అమెరికన్ విశ్వవిద్యాలయంలో గణితం అధ్యయనం చేశారు. కానీ తల్లి ఆర్టిస్ట్ కావడంతో చిన్నప్పటి నుంచి కళలపై మక్కువ పెంచుకున్న జహా 1972లో లండన్‌లోని ఆర్చిటెక్చరల్ అసోసియేషన్ స్కూల్లో విద్యను అభ్యసించారు. తన చుట్టూతా తన లోకాన్ని తిప్పుకున్న జహా ఆలోచనలు ఆమె డిజైన్‌లలో రిఫ్లెక్ట్ అయ్యేవి. ఉదాహరణే 89 డిగ్రీ ప్రపంచం. టైమ్‌ల్యాప్స్‌లో అప్పుడే పేలుతోన్న ఓ భవనం ఎలా కనిపిస్తుందో ఆమె శైలి అలా ఉంటుంది. ఇదో కొత్త తరహా శైలి. అంతకు ముందు ఎవరూ ఊహించని సృజన. జహా నాలుగో సంవత్సరం విద్యార్థిగా ఉన్నప్పుడే రష్యన్ ప్రసిద్ధ కళాకారుడైన కజిమిర్ మాలెవిచ్‌ను స్ఫూర్తిగా తీసుకుని వంతెన రూపంలో ఉండే హోటల్‌ను డ్రాయింగ్ వేశారు. 1977లో గ్రాడ్యుయేషన్ ముగిసిన వెంటనే నెదర్లాండ్‌లోని రోటర్‌డ్యామ్‌లోని మెట్రోపాలిటన్ ఆర్కిటెక్చర్ ఆఫీసులో చేరారు. అక్కడ ఇంజినీరుగా పనిచేస్తున్న పీటర్ రైస్ ప్రోత్సాహంతో 1980లో సొంతంగా ఆర్కిటెక్చర్ నిర్మాణ సంస్థను స్థాపించారు. ఆర్కిటెక్చర్ బోధకురాలిగా హార్వర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ డిజైన్, కేంబ్రిడ్జి యూనివర్శిటీ, చికాగో యూనివర్శిటీ, కొలంబియా యూనివర్శిటీల్లో కొంతకాలం పనిచేశారు. తక్కువ కాలంలోనే మంచి బోధకురాలిగా, వైవిధ్యమైన నమూనాలతో ప్రాజెక్టులు డిజైన్ చేసే వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. పెయింటింగ్, డ్రాయింగ్‌లలో కొత్త కొత్త పద్ధతులను కనిపెట్టారు.

1988లో న్యూయార్క్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన 'డికన్‌స్ట్రక్టివిజమ్ ఇన్ ఆర్కిటెక్చర్' అనే ఆధునిక కళా ప్రదర్శనకు ఎంపికైన ఆరుగురిలో జహా ఒకరు. జ్యామితీయ రేఖల నుంచే ఎన్నో భావాలు వ్యక్తీకరించే భవన నిర్మాణ డిజైన్ ఆమెది. మృదువైన వక్రాలు, భారీ పుటాకార ఆకారాలతో డిజైన్లు వేసే నియో-ఫ్యూచరిస్టిక్ శైలిలో పూర్తి చేసే ప్రపంచ దిగ్గజాలలో ఆమె ఒకరు.

అద్భుత కళా ఖండాలు

జహా మొదటగా పూర్తి చేసిన ప్రాజెక్టు జర్మనీలోని వీల్‌రేయిన్ విట్రో ఫైర్ స్టేషన్. దీనిని 1993లో పూర్తి చేశారు. ఇది చూడటానికి చిన్న ప్రాజెక్ట్ అయినప్పటికీ ఆమె కెరీర్‌నే మలుపు తిప్పింది. జహాకు మంచి గుర్తింపుతో బాటు గొప్ప నిర్మాతగా పేరు తెచ్చింది. గ్లాస్గో నది పక్కన నిర్మించిన స్కాట్లాండ్‌లోని రివర్‌సైడ్ మ్యూజియం జహా నిర్మించిన అత్యంత అందమైన బ్రిటీష్ భవనాల్లో ఒకటి. ప్రకృతి దృశ్యాలను నిశితంగా గమనించే జహా క్లైవ్ నది ఒరవడిని అనుకరిస్తూ కోపెన్‌హ్యాగెన్‌లోని ఆడ్రూప్‌గార్డ్ ఎక్స్‌టెన్షన్‌ను నిర్మించింది. వోల్ఫ్‌బర్గ్‌లో మంచుకొండ మీద నిర్మించిన ఫైనో సైన్స్ సెంటర్ అద్భుత కళాఖండంగా నిలిచింది. ఇవేగాక గ్వాంగ్జ్యూలో నిర్మించిన గ్వాంగ్జ్యూ ఒపెరా హౌస్, ఆస్ట్రేలియాలోని హంగర్‌బర్గ్‌బాహ్, అజర్‌బైజాన్‌లో నిర్మించిన హైడర్‌అలివ్యూ సెంటర్‌కు 2014లో డిజైన్ మ్యూజియం అవార్డును సొంతం చేసుకుంది. రోమ్‌లోని 'మ్యాక్సీ నేషనల్ మ్యూజియం ఆఫ్ ది 21 సెంచరీ ఆర్ట్స్', సియోల్‌లో నిర్మించిన డాంగ్‌డైమున్ డిజైన్ ప్లాజాలాంటివి ఎన్నో అద్భుత కట్టడాలున్నాయి. 2012 లండన్ ఒలింపిక్స్ కోసం నీటి మధ్యలో నిర్మించిన నాటకశాల ఆమెకు ఎనలేని కీర్తిని తెచ్చింది.

జహా బ్రాంకైటిస్ వ్యాధితో బాధపడుతూ 2016 మార్చి 31న మియామి ఆస్పత్రిలో గుండెపోటుతో మరణించారు. ఆమె డిజైన్ చేసిన 2017 బ్రిట్ అవార్డు విగ్రహం, 2022 ఫీఫా వరల్డ్ కప్ స్టేడియం నమూనాను ఆమె మరణానంతరం విడుదల చేశారు. ఇంత ప్రఖ్యాత ప్రాజెక్ట్‌లను డిజైన్ చేసింది ఇరాకీ మహిళ అని చాలామందికి తెలీదు.

– కుమారి

ఇండెక్స్

ప్రత్యేకం..................3
చుక్ చుక్ సైన్స్ బండి

స్టార్........4
యాక్షన్‌కైనా రెడీ

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10
సమాధి ధ్యానం

విశేషం............... 11
ఆట మారింది

కవిత్వమ్...............14
కాకుల కుట్ర

రాజకీయ వంశవృక్షాలు

అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
ఓ వన్య యాత్ర

తెలుసా...................15
వన్య లోకం

కథ 16
పరీక్ష

వివరం 20
గడ్డకట్టిన గ్రామం

రుచి.....................21
ఎగ్ రోల్స్

బాల నేస్తాలు.............23
తరాహ్ సాహసం

పద వికాసం.....
....24



ఊరి చిత్రం

పూదోటలతో అలరించే గ్రామీణ పరిసరాల్ని అద్దంపట్టేల ఇంటి గోడలు, సీలింగ్‌పై అద్దిన రకరకాల లతల డిజైన్ల నుంచి కళ్లు తిప్పలేకపోయాం. పోలాండ్‌లోని జాలీపీ గ్రామానికి ఇలాంటి ఓ అద్భుత కళతో పెయింటెడ్ విలేజీగా పేరు రావడంతోపాటు 1946 నుంచి అక్కడ ఈ పెయింటింగ్ సాంప్రదాయం కొనసాగడం, పెయింటింగ్ పోటీలు నిర్వహించబడటం ఆశ్చర్యపరిచాయి. కనీస వసతులు లేని కాన్పూర్ గ్రామంలో కష్టపడి చదువుకొని తిరిగి ఊరి కోసం పనిచేస్తున్న ప్రఖర్ అభినందనీయుడు. అథ్లెటిక్స్‌లోకి ప్రవేశించి పతకాలు సాధించిన క్రీడాకారులు అరుదుగా వున్న భారత్‌లో స్పార్టథ్లాన్‌లో ఏకధాటిగా 240 కి.మీ పరుగు తీసి కైరన్ డిసౌజా విజేతగా నిలిచాడు. మా అభిమాన హీరో నానీ గురించి కొత్త విషయాలు తెలుసుకున్నాం.

ఎన్.శ్రీనివాసరావు, అనంతపురం

పెళ్లిళ్లు ప్రేమలు

ప్రేమించి పెళ్లిచేసుకోవడం కాదు పెళ్లిచేసుకుని కూడా ప్రేమించగలగడం గొప్ప మనసుకి నిదర్శనం. ప్రేమకి అసలైన అర్థాన్ని అందించిన పెళ్లిళ్లు ప్రేమలు అట్టమీది కథ చదివించింది. ఎక్స్‌పర్ట్‌ల అభిప్రాయాలు ఆలోజింపచేశాయి. చెన్నై కిల్పాక్ ప్రాంతంలో సౌరశక్తి వినియోగాన్ని ఆ గ్రామానికి పరిచయం చేసిన సోలార్ సురేష్ నేటి తరానికి మార్గదర్శి. ఇలాంటి ప్రయోజనాలు అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తేగలిగితే భవిష్యత్‌లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోగలుతాము. ఆండీస్ అంచుల్లో ప్రేమ ప్రయాణం అలరించింది. నీవింకిన ఈ దేహంలో, స్వర్ణాభిషేకం కవితలు, రేడియో సంబరం బాగున్నాయి.

సునీత ఎమ్. ఆమదాలవలస

ప్రేమ దీవులు

హృదాయాకారంలో ఉన్న దీవులు, పర్వత సరస్సులు ఎంతో ప్రత్యేకంగా అనిపించాయి. వీధికుక్కలకి ఆసరాగా నిలిచి వాటి పరిరక్షణకి కృషిచేస్తున్న అనుసేహ్‌కి హ్యాట్స్ ఆఫ్. చిరుత నుంచి స్నేహితుడి ప్రాణాలు కాపాడిన సుమిత్ నిజమైన సాహసబాలుడు. వేలంటైన్స్‌డే స్పెషల్‌గా వచ్చిన ప్రేమజంటల చిత్రాలు ఆకట్టుకున్నాయి. పిచ్చాభిమానం, పక్కింటి పుల్లకూర, పచ్చని ఇల్లు, ఊరి చిత్రం బాగున్నాయి.

ఎస్. దేదీప్య, విజయవాడ

గ్రామం కనెక్టెడ్

ప్రపంచమంతా టెక్నాలజీ వైపు పరుగులు తీస్తుంటే కాన్పూర్‌లోని ఓ గ్రామంలో ఇప్పటికీ కనీస సదుపాయాలు లేకపోవడం, గుడ్డి దీపాల్లో పిల్లలు చదువుకునే పరిస్థితులు కనిపించడం విచారకరం. అలాంటి గ్రామంలో పుట్టిపెరిగిన ప్రఖర్ ఉన్నత చదువులు పూర్తిచేసి తిరిగి గ్రామాభివృద్ధికి పనిచేయడం అభినందనీయం. గోడమీది సీతాకోక చిలుక కథ, మూగప్రేమ, మీ నాన్‌స్టాప్ నానీ, నవ్వుల్ పువ్వుల్ బాగున్నాయి.

వి. వెంకటేష్, కర్నూలు

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

ప్రత్యేకం

చుక్ చుక్ సైన్స్ బండి



చాలా మందికి రైలు కోసం ఎదురుచూడటం చిరాకు పెట్టే విషయం. అయితే ఏడాదికోసారి వచ్చే ఓ రైలు బండి కోసం మాత్రం ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు అయితే అదో ఫేవరెట్ బండి. రైలు కదలకుండానే దానిలో ప్రయాణించడమంటే మొదటి బోగీ నుంచి చివరి బోగీ వరకు నడవడమే. ఈ జర్నీలో వాళ్లకు బోలెడు సైన్సు సంగతులు తెలుస్తాయి. శాస్త్రవేత్త అయిపోతానోచ్ అని మనసు కేరింతలు కొట్టేస్తుంది. అదే సైన్స్ ఎక్స్‌ప్రెస్. ఏటా దేశమంతా తిరుగుతూ బోలెడు సైన్సు కబుర్లు మోసుకెళ్లి పిల్లలకు పంచే ఈ రైలుబండి మొన్నే పట్టాలెక్కింది. మన ఊరు త్వరలో రానుంది.

ఇస్రో ఒక్కసారిగా 104 శాటిలైట్లను అంతరిక్షంలో వదిలొచ్చిన విషయం దేశం పేరుని గగనతలానికి తీసుకుపోయింది. కొన్ని రోజులు రాకెట్లు, శాటిలైట్లు అంటూ బడుల్లో ఒకటే చర్చ. అబ్దుల్ కలాం బాగా గుర్తొచ్చాడు. మరో అబ్దుల్ కలాం నేనవుతానంటూ ఇంకో విద్యార్థి పైకనేశాడు. ఓ విజ్ఞాన విజయం అంత స్ఫూర్తి నింపుతుంది. ఈ ఒక్కటే మన సైన్సు రంగం మొత్తాన్ని వివరించలేదుగా. అందుకే శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన అనేక విషయాలను బడి విద్యార్థులకు బాగా అర్థమయ్యేలా సైన్సు ఎక్స్‌ప్రెస్‌ను రూపొందిస్తారు. ఒకేసారి ఎన్నో సైన్స్ ఫెయిర్‌లు, అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొన్నంత విషయముండాలి. మన దేశంతోపాటు వివిధ దేశాల్లో చోటుచేసుకునే వైజ్ఞానిక అభివృద్ధిని, మార్పులను ఎప్పటికప్పుడు దేశంలోని మారుమూల గ్రామాల్లోని విద్యార్థులకు తెలిసేలా, వారిని ఆకట్టుకునేలా ప్రదర్శన ఉండాలి. అందుకే దేశ శాస్త్రీయ, సాంకేతిక విభాగం, జెర్మన్ ప్రభుత్వం, మ్యాక్స్ ప్ల్యాంక్ సొసైటీ, ఇండియన్ రైల్వేస్ సౌజన్యంతో వైవిధ్య భరితంగా రూపుదిద్దుకుంది ఈ ఏడాది సైన్స్ ఎక్స్‌ప్రెస్. తొలిసారి ఈ యాత్రను 2007 అక్టోబర్ 30న ఢిల్లీలో ప్రారంభించారు. పదహారు ఏసి కోచ్‌లతో రూపుదిద్దుకున్న సైన్స్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆరేడు నెలల్లో నాలుగు దఫాలుగా వైజ్ఞానిక ప్రదర్శనలని నిర్వహిస్తారు. ఎనిమిదేళ్ల ప్రదర్శనా కాలంలో 445 నగరాల్లో లక్షా నలభై రెండు వేల కి.మీ.లు ప్రయాణించి 1602 రోజుల పాటు కొనసాగిన ప్రదర్శనలని, కోటిన్నరకి పైగా ప్రజలు వీక్షించారు. అత్యధిక మంది సందర్శించిన మొబైల్ ప్రదర్శనగా గిన్నిస్ రికార్డ్సులో చోటు దక్కింది. ఎనిమిదేళ్లలో ఆరుసార్లు గిన్నిస్ రికార్డులని నెలకొల్పడం సైన్సు ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకత. మొదటి నాలుగు ఫేజ్‌ల్లో శాస్త్ర, సాంకేతికతలో ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న మార్పులపై ప్రదర్శనలు నిర్వహిస్తే, జీవవైవిధ్యం సంబంధిత విషయాలపై ఐదు నుంచి ఏడవ ఫేజ్ వరకు ప్రదర్శనలని నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల ప్రపంచ దేశాలు ఎదుర్కోనున్న పరిణామాలని ఎనిమిదో ఫేజ్ ప్రదర్శనలు అద్దం పడతాయి. ఆకస్మిక వరదలు, ప్రమాదకర స్థాయికి పెరుగుతున్న సముద్ర మట్టాలు, నిస్సారమవుతున్న భూములు, విషపూరిత ఆహారపదార్థాల ప్రాసెసింగ్ వంటివి ప్రదర్శనల్లో ప్రధానాంశాలు.

పర్యావరణానికే ప్రాధాన్యత

ఈసారి 9వ ఫేజ్ యాత్రలో పర్యావరణ పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. క్లైమేట్ యాక్షన్ స్పెషల్‌గా తీర్చిదిద్దిన ఈ ట్రైన్‌లో 16 ఏసీ కోచ్‌లు ఉంటాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ క్లైమేట్ ఛేంజ్, విక్రమ్ ఎ సరాభాయ్ కమ్యూనిటీ సైన్స్ సెంటర్, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా పలు ప్రదర్శనల్ని రూపొందించాయి. సందర్శించే విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలను చేయించనున్నారు. పర్యావరణ అసమతుల్యతలని తగ్గించేందుకు చేసుకున్న నవంబర్ 14, 2016 ప్యారిస్ ఒప్పందాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, దానిలో భాగస్వాములయ్యేలా ఈసారి ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 17, 2017న ఢిల్లీ సఫ్దర్‌గంజ్ స్టేషన్‌లో ప్రారంభమైన సైన్స్ ఎక్స్‌ప్రెస్‌లో పర్యావరణ పరిరక్షణకి దోహదపడే సందేశాత్మక ప్రదర్శనలతోపాటు విద్యార్థుల్లో పర్యావరణంపై సంభాషణలు, చర్చలని నడిపే అవకాశాన్ని కల్పిస్తున్నారు. దేశంలోని 20 రాష్ట్రాల్లో 68 స్టేషన్లకి చేరుకోనున్న ఈ సైన్స్ ఎక్స్‌ప్రెస్ తొలిసారిగా త్రిపురలో ఆగనుంది. మొత్తం 1900 కి.మీ.లు ప్రయాణించే సైన్స్ ఎక్స్‌ప్రెస్ ప్రదర్శనలు సెప్టెంబర్ 8న ముగుస్తాయి. మన తెలుగు రాష్ట్రాల్లో కొత్తవలస, గుడివాడ, మిర్యాలగూడ, కల్లూరు, కోడూరు రైల్వేస్టేషన్లకు మే, జూన్ నెలల్లో చేరుకుంటుంది. కొన్ని రోజులు స్టేషన్లలో నిలిపి, ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సందర్శకులని అనుమతిస్తారు. దీనికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదు కానీ కెమేరా, అగ్గిపెట్టెలు, సిగరెట్, పొగాకు సంబంధిత వస్తువులు, బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్, ఏ రకమైన పానీయాలు, పదునైన వస్తువులను మాత్రం లోనికి అనుమతించరు. ★

యాక్షన్‌కైనా రెడీ



చాక్లెట్ బాయ్‌గా పేరుపడిన కుర్రాడు మాంచి హైపర్ అంటే నమ్మగలమా. మార్షల్ ఆర్ట్స్‌తో ఇరగదీసే యాక్షన్ సరుకు ఉందంటే ఆశ్చర్యమేనా. రామ్ మాత్రం ఎనర్జీ ప్యాక్‌డ్. ప్రేమ కథా చిత్రాలకు, యాక్షన్ పార్ట్‌కు సెటయ్యేలా తనను తాను రెడీ చేసుకున్నాడు. కెరీర్ దారిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నాడు. డ్యాన్స్‌లోను అదరగొట్టే ఈ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో గురించి కొన్ని వివరాలు..



- రామ్ పోతినేని పుట్టింది హైదరాబాద్‌లోనైనా పెరిగిందంతా చెన్నైలోనే.
- తండ్రి మురళీమోహన్, తల్లి పద్మశ్రీ. సోదరుడు రవి కిషోర్. సోదరి స్మితా.
- సోదరుడు రవి కిషోర్ చలన చిత్ర నిర్మాత స్రవంతి రవి కిషోర్‌గా సుపరిచితుడు.
- తమిళనాడులోని చెట్టినాడ్ విద్యాశ్రమంలో పాఠశాల, సెయింట్ జాన్స్‌లో హైస్కూలు విద్యను పూర్తి చేశాడు.
- చిన్నప్పుడు డాన్స్, గుర్రపు స్వారీ, కుంగ్ ఫూ, మేజిక్, జావెలిన్ త్రో లాంటి ఆటపాటల్లో ముందుండే వాడు.
- ఒకటో తరగతిలో ఉన్నప్పుడు టీచర్ పెద్ద అయిదే ఏమవుతావని అడిగితే నేను హీరోనవుతానని అప్పుడే చెప్పాడట రామ్.
- రామ్ 11 ఏళ్లనాటికే తమిళ షార్ట్ ఫిలిం 'అడయాళం'లో అమాయక బాలుడి పాత్రలో నటించాడు. తన అద్భుత నటనకు యూరోపియన్ మూవీస్ ఫెస్టివల్ ఉత్తమ నటుడి అవార్డు దక్కింది.
- 2006లో 'దేవదాసు' చిత్రంతో తెలుగు తెరపై అరంగేట్రం చేశాడు. తను మొదటి సినిమాతోనే బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని అందుకోవడమేగాక ఫిలింఫేర్ ఉత్తమ నూతన నటుడు అవార్డును అందుకున్నాడు. 180 రోజులపాటు ఆడింది.
- రెండో చిత్రం 'జగడం' విజయం సాధించకపోయినా విమర్శకుల నుంచి మంచి ప్రశంసలను అందించింది.
- శ్రీనువైట్ల దర్శకత్వంలో చేసిన 'రెడీ' చిత్రం భారీ విజయం అందించడమే కాక రామ్‌ని స్టార్‌ను చేసింది.
- హిందీలో వెంకటేశ్ నటించిన 'బోల్ బచ్చన్' చిత్రం తెలుగులో మసాలా అనే పేరుతో రీమేక్ చేశారు. ఇందులో వెంకటేష్‌తో కలసి నటించాడు.
- 2011లో నటించిన 'కందిరీగ'తో తనకు లవర్‌బాయ్ ఇమేజ్ వచ్చింది. మాస్ పాత్రలను కూడా చేయగలనని నిరూపించుకున్నాడు.
- రామ్ నటించిన నేను శైలజ, శివమ్, గణేష్ చిత్రాలకు తన అన్నయ్య స్రవంతి రవి కిషోరే నిర్మాత.
- రామ్ తెలుగు, తమిళ భాషలో నటించినా ప్రధానంగా తెలుగుపైనే దృష్టి పెట్టాడు.
- తనకి వెంకటేష్, శ్రీదేవి, సౌందర్య అంటే ఇష్టమట.
- 2016లో కీర్తి సురేష్‌తో కలిసి నటించిన 'నేను శైలజ' చిత్రం భారీ విజయాన్ని సాధించింది.
- ఆ చిత్రంలోని క్రేజీ క్రేజీ ..పాట యూట్యూబ్‌లో అత్యధికంగా చేసిన తెలుగుపాటగా రికార్డు పొందింది.
- సామాజిక మాధ్యమాల ద్వారా యాక్టివ్‌గానే ఉంటున్నాడు రామ్.
- మస్కా, రామ రామ కృష్ణా కృష్ణా, ఎందుకంటే ప్రేమంట, ఒంగోలు గిత్త, పండుగ చేస్కో తదితర చిత్రాలలో నటించాడు.
- మార్షల్ ఆర్ట్సలో తన పట్టును తన చిత్రాల్లో చూపిస్తుంటాడు. 'దేవదాసు'లో బ్రూస్ లీ ఇష్టమైన ఆయుధం నున్‌చాక్‌ను తిప్పాడు. 'గణేష్'లో ఫైట్స్ కోసం జపనీస్ యుద్ధ కళను నేర్చుకున్నాడు. దీనిని 'షావోలిన్ 36 చాంబర్' చిత్రంలో ఉపయోగించారు.
- త్వరలో రామ్ అన్నయ్య నిర్మాతగా తీస్తున్న చిత్రంలో మనకు కనిపించబోతున్నాడు.
- ఆ చిత్రం కోసం పలకల దేహం కోసం భారీ కసరత్తులు చేస్తున్నాడని కొందరి మాట.

నవ్వుల్ - పువ్వుల్

బండ గుర్తు

వెంగళప్ప: హలో రవీ ఎంత తిరిగినా మీ ఇల్లు అడ్రసు దొరకట్లేదురా...
రవి: నువ్వున్న దగ్గర ఓ గుర్తు చెప్పు
వెంగళప్ప: ఇక్కడొకతను రోడ్డు పక్కన నిల్చున్నాడు.

కిసుక్కు

రాము: తదేకంగా నీ మ్యారేజ్ సర్టిఫికెట్ చూస్తున్నావ్ ఎందుకు?
వెంగళప్ప: ఎక్స్‌పైరీ డేట్ ఎప్పుడా అని....

ముందు చూపు



రోగి: డాక్టర్ గారూ! నాకు దగ్గర వున్న వస్తువులే కనిపిస్తున్నాయి. దూరంగా వున్నవి కనిపించడం లేదు ఏం చేయమంటారు?
డాక్టరు: అన్నింటినీ దగ్గరికి వెళ్ళి చూస్తే సరి!

కలల పిచ్చి

దినేష్: డాక్టర్ గారూ నాకు సరిగా నిద్రపట్టడం లేదు. కలలో క్రికెట్ మ్యాచ్‌లు కనిపిస్తున్నాయ్!
డాక్టర్: అయితే ఇవాల్టి నుండి ఈ మందులు వాడు హాయిగా నిద్రపడుతుంది.
దినేష్: ఎల్లుండి నుంచి వేసుకుంటా రేపే ఫైనల్ మ్యాచ్.
డాక్టర్:ఆ......

స్టూడియోకి

కిరణ్: సార్....నేను అన్నపూర్ణ స్టూడియోస్‌కి వెళ్లాలి కాస్త ఎలా వెళ్లాలో చెప్తారా?
వెంగళప్ప: ఎలా వెళ్లడమేంటి?...మేకప్ వేసుకుని కదా వెళ్లేది!



ప్రోగ్రెస్

చింటు: బంటీ... టీచర్‌కి స్టూడెంట్‌కి తేడా ఏంటి?
బంటీ: మనం నెక్స్ట్ ఇయర్‌లో పై తరగతికి వెళతాం... కానీ టీచర్ మాత్రం ఇక్కడే వుంటారు.

కిసుక్కు సిత్రం

అప్పుడే ఎండాకాలం వచ్చేసిందబ్బా...!

నాకు నచ్చిన చిత్రం



ఇల్లస్ట్రేటర్ : జీన్ జులియన్

సేకరణ : ఆర్ . లక్ష్మణ రావు, విజయనగరం

ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. తరచూ ఈ మాట చెప్పకుని పొంగిపోతుంటాం మనం. అయితే జాతీయంగా, రాష్ట్రీయంగా, స్థానికంగా నిరాటంకంగా సాగిపోతున్న వారసత్వ రాజకీయాలను చూసినప్పడే మనది అసలు ప్రజాస్వామ్య దేశమేనా అన్న కొండంత అనుమానం కలుగుతుంటుంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు బంధుత్వాలతో విరాజిల్లుతుంటాయి. తల్లీ కొడుకులు, తండ్రీ కూతుళ్లు, అన్నదమ్ములు, తోడికోడళ్లు, ఆడపడుచులు, అక్కచెల్లెళ్లు, మామాఅల్లుళ్లు ...ఇలా ఏ ఒక్క వరసకూ కొరత వుండదు. ఒక్కోసారి ఒకే పార్టీలో, ఒక్కోసారి వైరి పార్టీల్లో వుంటూ మొత్తం మీద అధికారం మాత్రం అనుభవిస్తుంటారు. పదవుల అండతో నిరాటంకంగా వ్యాపారాలు చేసుకుంటుంటారు. పెద్ద దిక్కు పోయినప్పడు వ్యాపార వారసత్వంతో పాటు రాజకీయ వారసత్వం కోసం బజారున పడడానికి కూడా సిగ్గు పడరు. తాజా తమిళనాడు ఘటన అయినా నిన్నటి ములాయం కుటుంబ కలహాలైనా పెత్తనం కోసమే తపన. ప్రజాక్షేమం కోసం పిసరంతైనా యావ లేనే లేదు. అలాంటి రాజకీయ వంశవృక్షాలపై ఈ వారం అట్టమీది కథ.

కె. అంజన

రాజకీయ వంశవృక్షాలు

చరికం పోయినా కుహనా రాజకుటుంబాల వారసత్వం మాత్రం పోలేదు. తరతరాలుగా సాగుతూనే వుంది. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత దేశం వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు. సుమారు 75 కుటుంబాలు జాతీయ, ప్రాంతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. కనీసం నాలుగు తరాల నుంచి రెండేసి తరాల వరకు వారసత్వ రాజకీయాలను అందిపుచ్చుకుంటున్న కుటుంబాలు మన కళ్లెదుటే వున్నాయి. కేంద్రంలో గాంధీ (నెహ్రూతో ప్రారంభమైంది) కుటుంబం మొదలుకొని హర్యానాలో చౌతాలాలు నాలుగు తరాలుగా రాజకీయాల్లో వున్న వారే. వీరు కాక జమ్ము కాశ్మీర్‌లో అబ్దుల్లాలు, మధ్యప్రదేశ్‌లో సింధియాలు, మహారాష్ట్రలో థాకరేలు, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్-నాయుడు, తెలంగాణాలో కెసిఆర్ కుటుంబాలు వుండనే వున్నాయి. ఈ కుటుంబాల ఊసు లేకుండా ఆయా పార్టీలను చూడడం చాలా కష్టం.

గాంధీ-నెహ్రూ వారసత్వం

దేశంలో వారసత్వ రాజకీయాల గురించిన ప్రస్తావన చేసీచేయగానే గుర్తొచ్చే కుటుంబం గాంధీ కుటుంబం. కావడానికి నెహ్రూ కుటుంబమే అయినా ఆ పేరుతోనే నిలిచిపోయింది. జవహర్‌లాల్ నెహ్రూతో ప్రారంభమై... కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీతో వర్ధిల్లుతోంది. నెహ్రూ మరణంతో ఇందిరా గాంధీ ప్రధాని పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఆమె ఆకస్మిక మరణంతో రాజీవ్ గాంధీ గద్దెనెక్కారు. అనుకోకుండా ఆయన తీవ్రవాదుల దాడిలో మృతి చెందడంతో సోనియా బరిలోకి దిగాల్సి వచ్చింది. ఇకపోతే ఇదే కుటుంబానికి చెందిన మేనకా గాంధీ భర్త సంజయ్ విమాన ప్రమాదంలో మరణించడంతో 'సంజయ్ విచార్ మంచ్' (1982) స్థాపించారు. అయితే తర్వాత (1988) దాన్ని జనతా దళ్‌లో విలీనం చేశారు. 1984లో అమేథీ నియోజకవర్గం నుంచి మరిది రాజీవ్‌గాంధీపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిని చవిచూశారు. 2004లో సోనియా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో తనయుడు వరుణ్ గాంధీతో సహా బి.జె.పిలో చేరారు మేనకా గాంధీ. సోనియా కుమారుడు రాహుల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగాను, పార్లమెంటు సభ్యుడుగాను వున్నారు. కుమార్తె ప్రియాంక క్రియాశీల రాజకీయాల్లో లేకపోయినా పార్టీ విజయానికై ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది.

ములాయం కుటుంబమా! మజాకానా!

ఉత్తరప్రదేశ్‌లో చెప్పుకోదగిన రాజకీయ వంశవృక్షం ములాయం సింగ్ యాదవ్‌ది. ఈ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.' ములాయం సింగ్ యాదవ్



అఖిలేశ్ యాదవ్, డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రామ్‌గోపాల్, శివ్‌పాల్, ములాయం సింగ్

సమాజ్‌వాది పార్టీ నిర్మాత. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన 1989లో తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పటికీ సమాజ్‌వాది పార్టీని స్థాపించింది మాత్రం 1992లో. కేంద్ర రక్షణ మంత్రిగా ముమ్మార్లు పనిచేశారు. ప్రస్తుతానికి అజామ్‌గఢ్ ఎంపీగా వున్నారు. ఇక ఆయన పెద్ద కుమారుడు అఖిలేష్ యాదవ్ యు.పి. ముఖ్యమంత్రి. కన్నౌజ్ లోక్‌సభ ఉప ఎన్నికలలో (2000) గెలుపొంది రాజకీయ అరంగేట్రం చేశారు. మూడు సార్లు ఎంపీగా నెగ్గిన ఆయన ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ శాసన మండలి సభ్యులు. పార్టీ మీద పట్టుకై తండ్రీ కొడుకులు, బాబాయ్-అబ్బాయ్ మధ్య పోరు నిన్నటి దాకా రంజుగా సాగినా అసెంబ్లీ ఎన్నికల తేదీల ప్రకటనతో అన్నీ సర్దుకుని అందరూ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్నారు. ములాయం పెద్ద కోడలు, అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ కూడా రాజకీయవేత్తే. ఈమె రాజకీయ జీవితం విజయాలతో ప్రారంభం కాలేదు. 2009లో ఫిరోజాబాద్ ఉప ఎన్నికలలో పోటీ చేసి కాంగ్రెస్ చేతిలో పరాజయం పాలయ్యారు (ఇప్పుడు అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది ఎస్‌పి). ఆ తర్వాత 2012లో కన్నౌజ్ లోక్‌సభ ఉప ఎన్నికలలో గెలుపొందారు. 2014 లోక్‌సభ ఎన్నికలలో అదే స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ములాయం చిన్న కోడలు అపర్ణ యాదవ్ ఈసారి ఎన్నికల బరిలోకి దిగారు. తన అలకలు, అభిప్రాయ బేధాలను పక్కన పెట్టి మరీ అపర్ణ గెలుపు కోసం ములాయం ఎన్నికల ప్రచారం చేశారు. ఇక శివపాల్ సింగ్ యాదవ్ ములాయం పెద్ద సోదరుడు. ములాయం సింగ్ నియోజకవర్గ బాగోగులు చూసుకునేవాడు. చివరిసారి ములాయం ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అసలు సిసలు సీఎంగా హల్‌చల్ చేశాడు. గతేడాది ఎస్.పి. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం కొన్ని అవాంతరాలు ఎదురవడం, చివరికి ఎస్.పి. నుంచి బయటికి వెళ్లి సొంత కుంపటి పెట్టి తంటాలు పడుతున్నారు. గతంలో ఎస్.పిలో పలు మంత్రిత్వ శాఖలను కూడా నిర్వహించారు. రెండవ సోదరుడు అభయ్ రామ్ వ్యవసాయదారుడు. ఈయన కుమారుడైన ధర్మేంద్ర యాదవ్ ప్రస్తుతం బదాయున్ ఎంపీగా వున్నారు. వరసకు తమ్ముడైన రామ్‌గోపాల్ యాదవ్ రాజకీయవేత్త. పార్టీ కీలక నేత, వ్యూహకర్త అయిన రామ్ గోపాల్ రాజ్యసభ సభ్యుడు. 2012లో అఖిలేష్ ముఖ్యమంత్రి కావడానికి ఎంతగానో సహాయపడ్డారు. ఈయన కుమారుడు అక్షయ్ కుమార్ ఫిరోజాబాద్ ఎంపీ. ఇలా ములాయం కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రాజకీయ బాధ్యతల్లో వున్నవారే. వుండాలని ఉబలాటపడుతున్నవారే.

లాలూ ఫ్యామిలీ

బీహార్ పేరు చెబుతుండగానే గుర్తొచ్చే నేత లాలూ ప్రసాద్ యాదవ్. పశుగ్రాసం కుంభకోణంలో ఇరుక్కుని జైలు శిక్ష అనుభవించిన మాజీ ముఖ్యమంత్రి. జైల్లో వున్న సమయంలో భార్య రబ్రీ దేవిని తనకు బదులుగా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టారు. కుటుంబంలో కొడుకులు, కుమార్తెలు చాలా వరకు రాజకీయాల్లోనే వున్నారు. రావాలని ఉవ్విళ్లూరుతున్నారు. కుమారుడు సాధు యాదవ్ మాజీ ఎంపీ. మరో కుమారుడు ప్రతాప్ యాదవ్, కుమార్తె మీసా భారతి ఆర్‌జెడి నేతలే. మరో కుమారుడు తేజశ్వి యాదవ్ తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని ఆశపడుతున్నాడు. ఇక దగ్గర బంధువులను మొదలుకొని వేలు విడిచిన వారి వరకు అందరూ పార్టీలోనో, స్థానిక రాజకీయాల్లోనో బాధ్యతలు చూస్తున్న వారే.

తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్, మీసా భారతి

సాధు యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి

కరుణ కుటుంబం

తమిళనాట నిత్యం వార్తల్లో వుండే పార్టీలు రెండే రెండు. ఒకటి డి.ఎం.కె. రెండు ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. వారసత్వ రాజకీయాలకు ఇవి రెండూ పెట్టింది పేరు. డిఎంకె అధినేత కరుణానిధి దేశంలోకెల్లా కురు వృద్ధ రాజకీయ నాయకుడు. 1969-2011 మధ్యకాలంలో ఐదు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన సంతానం, తోబుట్టువులు, వారి సంతానంతో డి.ఎం.కె కళకళలాడుతుంటుంది. అంతర్గత పట్టుకై కుమ్ములాటలూ వుంటూనే వుంటాయి. ఆయన పెద్ద కుమారుడు అళగిరి తండ్రి తర్వాత పట్టాభిషిక్తుడు కావాలని కలలు కంటుంటాడు. ఆయనకున్న పరిమిత శక్తిసామర్థ్యాలను దృష్టిలో వుంచుకున్న కరుణానిధి తన వారసుడిగా స్టాలిన్ అనే చెప్తుంటాడు. అయితే ఆయన తదనంతరమే సుమా. కుమార్తె కనిమొళి రాజ్యసభ సభ్యురాలు. 2జి స్పెక్ట్రమ్ కేసులో అరెస్టయి ఆరు మాసాల జైలు శిక్ష కూడా అనుభవించింది. సమీప బంధువైన

చిన్నా చితకా..

ఇక అంతగా వార్తలకెక్కని రాజకీయ వారసుల సంఖ్య తక్కువేం కాదు. ఒకప్పుడు ప్రధాన మంత్రులుగా పనిచేసిన చరణ్ సింగ్, లాల్ బహదూర్ శాస్త్రి, చరణ్ సింగ్, దేవగౌడ కుమారులు రాజకీయాల్లోనే వున్నారు. చరణ్ సింగ్ కుమారుడు అజిత్ సింగ్. ఆ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్ఎల్‌డి) అధినేత, కేంద్ర మంత్రిగా కూడా చేశారు. శాస్త్రి కుమారుడు అనిల్ శాస్త్రి కాంగ్రెస్ నేత. మాజీ కేంద్ర మంత్రి. ఆయన కుమారుడు సునీల్ శాస్త్రి బిజెపి నేత. లాల్ కూతురు బిడ్డ సిద్ధార్థ్ సింగ్ బిజెపి నేతగా వున్నారు. చరణ్ సింగ్ కుమారుడు పంకజ్ శేఖర్ బిజెపి సభ్యుడు. నీరజ్ శేఖర్ సమాజ్‌వాది పార్టీ లోక్ సభ సభ్యుడు. హెచ్‌డి దేవగౌడ ప్రధానిగాను, కర్నాటక ముఖ్యమంత్రిగాను పనిచేశారు. ఆయన కుమారులు హెచ్‌డి రేవన్న, కుమారస్వామి. ఇద్దరూ రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖులే. కుమారస్వామి సీఎం పీఠాన్ని సైతం అధిష్టించిన వారు. ఆయన భార్య అనిత కుమారస్వామి మాజీ ఎమ్మెల్యే. లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పి.ఎ. సంగ్మా (అస్సాం) కాంగ్రెస్ నుంచి బైటకెళ్లి సొంత కుంపటి పెట్టారు. ఆయన కుమార్తె అతి పిన్న వయస్సులోనే ఎంపీగా ఎన్నికై రికార్డు సృష్టించారు. మహారాష్ట్రలో పవార్ కుటుంబం గురించి కూడా ప్రస్తావించుకోవాలి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్.. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి. కుమారుడు అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా చేశారు. కుమార్తె సుప్రియా సూలే లోక్‌సభ సభ్యురాలు. ఇదే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా చేసిన బిజెపి నేత గోపీనాథ్ ముండే కుమార్తె పంకజా ముండే ప్రస్తుతం ఆ రాష్ట్ర మంత్రిగా వున్నారు. తెలుగు రాష్ట్రంలో వైయస్సార్‌ది చిన్న సైజు రాజకీయ వంశవృక్షమే వుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన మరణానంతరం కొడుకు జగన్ వైఎస్సార్‌సీపీ స్థాపించారు. వైయస్సార్ భార్య విజయమ్మ ఎమ్మెల్యేగా గెలిచారు. కుమారుడు జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర ప్రతిపక్ష నేతగా వున్నారు. కుమార్తె షర్మిల పార్టీ యువ నేత.

అళగిరి

స్టాలిన్

కనిమొళి

కరుణానిధి

మురసోలి మారన్, దయానిధి మారన్

'ప్రజాతంత్ర విలువలకు కట్టుబడాలి'

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు బృహత్తర పాత్ర వుండాలి. గత రెండు దశాబ్దాలుగా ప్రాంతీయ పార్టీలు కుటుంబ ఆధిపత్యం లేదా వారసత్వ రాజకీయాలు పెరిగిపోతున్న పరిస్థితి చూస్తున్నాం. కుటుంబ ప్రయోజనాలను వ్యాపార ప్రయోజనాలతో కలగలిపే ధోరణి చాలా ప్రాంతీయ పార్టీల్లో నెలకొని వుంది. దీనికి పంజాబ్ ఒక తిరుగులేని ఉదాహరణ. అక్కడ ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి పదవుల్లోను, అలాగే పార్టీలో కీలక బాధ్యతల్లోను తండ్రి, కొడుకులే వున్నారు. అన్నా డిఎంకె విషయానికొస్తే, శశికళ జయలలిత కుటుంబ సభ్యురాలు కాదు. కానీ, సరోగసీ కుటుంబ సభ్యురాలిగా వున్నారు. సిద్ధాంతం, కార్యక్రమానికి సంబంధించి దివాళాకోరు రాజకీయాలను ప్రాంతీయ పార్టీలు అనుసరిస్తున్నాయి. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయాలన్నా, ఆరోగ్యకరమైన పార్టీ ఆధారిత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్నా సిద్ధాంతం, ప్రజాతంత్ర విలువలకు రాజకీయ పార్టీలు కట్టుబడి వుండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది.



-ప్రకాష్ కరత్, పీపుల్స్ డెమోక్రసీ (పి.డి.) సంపాదకులు

దయానిధి మారన్ ఒకప్పుడు కరుణానిధికి అత్యంత సన్నిహితంగా వుండేవాడు. మారన్ సోదరుడు కళానిధి సన్ టీవీ నెట్‌వర్క్ పర్యవేక్షిస్తుంటాడు. ఇక ఇటీవల మరణించిన జయలలిత రాజకీయ వారసత్వంకై ఇటీవల నెలకొన్న సంక్షోభాన్ని ఇంకా మరిచేపోలేదు మనం. జయ స్నేహితురాలు శశికళ, నమ్మిన బంటు పన్నీర్‌సెల్వం, మెచ్చిన నేత పళనిస్వామి మధ్య యుద్ధమే సాగి సుప్రీం జోక్యంతో ఒక కొలిక్కి వచ్చినట్లైంది.

చౌతాలా చాతుర్యం

హర్యానాలో చౌతాలా కుటుంబం గురించి చెప్పాల్సింది చాలానే వుంది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) నిర్మాత దేవీలాల్. 2000 సంవత్సరంలో ఉపప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన కుమారుడు ఓమ్ ప్రకాష్ చౌతాలా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. అజయ్ చౌతాలా, దుష్యంత్ చౌతాలా వారి మనుమలు. 16వ లోక్‌సభలో అత్యంత పిన్నవయస్కుడు దుష్యంత్ చౌతాలా. ఐ.ఎన్.ఎల్.డి నాల్గవ తరం నేత ఇతను. రాష్ట్ర రాజకీయాలలో ఈ కుటుంబానిదే పెద్ద పీట.

సింధియాలు

రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో సింధియాల హవా అంతా ఇంతా కాదు. కావడానికి ఒకటే కుటుంబమైనా కాంగ్రెస్, బిజెపిలలో వీరిదే పెత్తనం. వీరు గ్వాలియర్ రాచకుటుంబీకులు. రాజమాత విజయరాజె సింధియా మొట్ట మొదట కాంగ్రెస్ టికెట్‌పై లోక్‌సభ సభ్యత్వం పొందారు. ఆ తర్వాత సంయుక్త విధాయక్ దళ్‌లో చేరారు. అనంతరం జనసంఘ్‌లో చేరి బిజెపి వ్యవస్థాపక సభ్యురాలిగా మారారు. కాంగ్రెస్ నేత మాధవరావ్ సింధియా ఆమె కుమారుడు. తల్లి బిజెపి ఉపాధ్యక్షురాలు కావడంతో ఒకే కోటలో వేర్వేరుగా నివసించేవారు. ఇక కుమార్తెలు వసుంధర రాజె సింధియా, యశోధర రాజె సింధియాలు బిజెపి నేతలు. వసుంధర రాజె రాజస్థాన్ సీఎంగా వున్నారు. ఈమె కుమారుడు దుష్యంత్ బిజెపి నాయకుడే. మాధవరావ్ సింధియా కుమారుడు జ్యోతిరాదిత్య సింధియా కాంగ్రెస్ నేత. ఈయన ఏకైక కుమారుడు మాధవరావ్. ఆస్తులకు సంబంధించిన కేసులు, వివాదాలు విజయరాజె సంతానం మధ్య నేటికీ నడుస్తూనే వున్నాయి. అవే రాజకీయంగానూ ప్రతిబింబిస్తున్నాయి.







జ్యోతిరాదిత్య సింధియా, దుష్యంత్ సింధియా, విజయరాజె సింధియా

మాధవ్‌రావ్ సింధియా, వసుంధరా రాజె సింధియా, యశోధరా రాజె







బాదల్ బ్రిగేడ్

పంజాబ్ రాజకీయాలలో బాదల్ కుటుంబానిది ప్రధాన స్థానం. శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఎడి) పేరు చెప్పగానే గుర్తొచ్చేది ప్రకాష్ సింగ్ బాదల్. ఆయన కుమారుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్, కోడలు హర్‌సిమ్రత్ కౌర్ బాదల్. రాష్ట్రంలో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏలుతున్న పార్టీ ఇది. కోడలు, సుఖ్‌బీర్ భార్య హర్‌సిమ్రత్ కౌర్ కేంద్ర మంత్రిగా వున్నారు. అన్ని కుటుంబాల్లో వున్నట్టే





హర్‌సిమ్రత్ కౌర్, మన్‌ప్రీత్ సింగ్ బాదల్





సుఖ్‌బీర్ సింగ్ బాదల్, ప్రకాశ్ సింగ్ బాదల్

పార్టీ	మొత్తం	శాతం	మొత్తం	శాతం	మొత్తం	శాతం
	(2004)		(2009)		(2014)	
AIADMK	0	0	9	11.11	37	16.22
BJD	11	27.27	14	42.86	20	40
BJP	138	14.49	115	19.13	282	14.89
BSP	19	10.53	21	38.1	0	0
CPI	10	10	4	0	1	100
CPM	43	13.95	16	18.75	9	11.11
DMK	16	18.75	18	33.33	0	0
INC	145	28.28	207	39.61	44	47.73
JD(U)	8	12.5	20	15	2	0
NCP	9	11.11	9	88.89	6	33.33
RJD	24	8.33	4	25	4	0
RLD	3	66.67	5	100	3	33.33
SAD	8	25	4	50	4	25
PMK	6	0	0	0	1	100
...						
Total	**543**	**20.07**	**543**	**30.07**	**543**	**21.92**

పార్టీల పరంగా వారసత్వ ఎంపీల శాతం (2004-14)

Source: Democratic Dynasties: State, Party and Family in Contemporary Indian Politics

ఇక్కడా ఫ్యాక్షనిజం వుంది. ప్రకాష్ సింగ్ మేనల్లుడు, ఒకప్పటి రాష్ట్ర ఆర్థిక మంత్రి మన్‌ప్రీత్ సింగ్ బాదల్ ఎస్ఎడిని వీడి పీపుల్స్ పార్టీ ఆఫ్ పంజాబ్ (పిపిపి)ని స్థాపించారు. అయితే 2010లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి, అకాలీదళ్‌పై పోటీగా భటిండా అర్బన్ నియోజకవర్గంలో పోటీకి నిల్చారు.

థాకరే 'సేన'

మహారాష్ట్రలో థాకరే కుటుంబ మతతత్వ రాజకీయాలు తెలియనివి కావు. కళాకారులు, రచయితలు, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు ఎవరైనా సరే వీరి భావజాలానికి అనుకూలంగానే వుండాలని శాసిస్తుంటారు. ధిక్కరించిన వారిపై ప్రతీకార జ్వాలలు కక్కుతుంటారు. అలాంటి కుటుంబ పెద్ద బాల్‌థాకరే 1966లో శివసేనను స్థాపించారు. ఆయన కుమారుడు ఉద్ధవ్ థాకరే.. పార్టీ అధ్యక్షుడు కూడా. రాష్ట్రంలో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. బాల్ థాకరేతో వచ్చిన విభేదాల కారణంగా మేనల్లుడు రాజ్ థాకరే మహారాష్ట్ర నవ నిర్మాణ సేన స్థాపించారు. ఇక ఆదిత్య థాకరే ఉద్ధవ్ కుమారుడు. ఒకే కుటుంబానికి చెందిన వీరిరువురూ ఏ పార్టీలో వున్నా రాష్ట్రం మీద పెత్తనం మాత్రం వీరిదే.

ఎన్టీఆర్ కుటుంబం

మన రాష్ట్రంలో 80ల్లో సుడిగాలి పర్యటనతో, ఆంధ్రుల ఆత్మాభిమాన నినాదంతో కాంగ్రెస్ వ్యతిరేక వేదిక మీద తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నటుడు ఎన్టీ రామారావు. 1985లో పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి 1989లో ఓడిపోయింది. 1994లో తిరిగి అధికారంలోకి వచ్చినప్పటికీ అది మూన్నాళ్ల ముచ్చటే అయ్యింది. అల్లుడు నారా చంద్రబాబు నాయుడుకు, ఆయనకు మధ్య తలెత్తిన సమస్యలు పెరిగి పెద్దవై ఆయనను పార్టీ ఆధిపత్యానికే దూరం చేశాయి. ఈ కష్టకాలంలో కుమారులు హరికృష్ణ, బాలకృష్ణ సైతం తండ్రికి శత్రువైన నాయుడికే మద్దతు తెలపడం విశేషం. పార్టీని సొంతం చేసుకున్న నాయుడు ఆ తర్వాత రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామానంతరం తిరిగి ప్రస్తుతం ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ఇకపోతే ఆయన కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి కాంగ్రెస్‌లో చేరి, అనంతరం దాన్ని వీడి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఇక అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యులు. ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా చేసిన అనుభవం. మరో కుమారుడు బాలకృష్ణ ప్రస్తుతం ఎమ్మెల్యేగా వున్నారు. మనవడు నారా లోకేష్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో వున్నారు. ఎన్టీఆర్ రెండవ భార్య లక్ష్మీ పార్వతి ఎన్టీఆర్ టి.డి.పిని స్థాపించారు.

కె.సి.ఆర్. కుటుంబం

తెలంగాణాలో చెప్పుకోదగిన రాజకీయ కుటుంబం కె .చంద్రశేఖర రావుది. మొదట తెలుగుదేశంలో వుండేవారు. రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. వీరిది 4జి సర్కార్ అంటుంటారు. 1. కెసిఆర్. 2 కుమారుడు కెటిఆర్. 3. కుమార్తె కవిత 4. మేనల్లుడు హరీష్ రావ్. వీరే ఆ పార్టీలో ప్రధానమైన వారు. కెటిఆర్ రాష్ట్ర మంత్రిగా, ఇంగ్లీషు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో యువతను ఆకట్టుకుంటుంటారు. కుమార్తె ఢిల్లీ రాజకీయాలలో బిజీ. హరీష్ రావ్ గ్రామీణ తెలంగాణలో హల్‌చల్ చేస్తుంటారు.

అబ్దుల్లా - సయ్యద్ కుటుంబాలు

కాశ్మీర్‌లో అబ్దుల్లా కుటుంబం, సయ్యద్ కుటుంబం వారసత్వ రాజకీయాలకు నిలువుటద్దాలు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ వ్యవస్థాపకుడు షేక్ అబ్దుల్లా. జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రిగానూ చక్రం తిప్పారు. ఆయన కుమారుడు ఫరూక్ అబ్దుల్లా ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర సీఎం అయ్యారు. ఆ తర్వాత ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగాను, కేంద్ర మంత్రిగాను పనిచేశారు. ముఫ్తీ మహ్మద్ సయ్యద్ కుటుంబమూ తక్కువ కాదు. ఆయన పలు పార్టీలలో అనేక రకాల బాధ్యతలు, పదవులు చేపట్టాక పిడిపి పార్టీని నిర్మించారు. ముఖ్యమంత్రిగానూ చేశారు. 2014లో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మరణానంతరం కుమార్తె మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.

ఇక్కడ ఎక్కడ చూసినా పదవులు, వ్యాపారాలే ప్రధానం... విలువలకు స్థానం ఆ తర్వాతే. అందుకోసం కత్తులే నూరుతారు. మాటల యుద్ధాలే చేస్తారు. దేనికైనా రెడీ.



హరికృష్ణ, బాలకృష్ణ, పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబు, ఎన్టీఆర్

వింత లోకం

బాస్ అక్కర్లేదు



స్వీడన్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీకి సీఈవో లేరు. అక్కడ 'చెప్పండి బాస్' అనే మాటే వినబడదు. ఉన్న 40 మంది ఉద్యోగులు కలసి నిర్ణయం తీసుకుని ప్రాజెక్టులు పక్కాగా పూర్తి చేసేస్తున్నారు. కంపెనీ కూడా మంచి విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పుడదే పెద్ద సంచలనంగా మారింది. ఓ కంపెనీకి బాస్ లేకుండా నెగ్గుకు రావడం కష్టమనే ఆలోచనలో ఉన్నవాళ్లందరూ ఉలిక్కిపడుతున్నారు. సీఈవో అనే పోస్ట్‌కు ఉస్టింగ్ ఇచ్చేసిన ఈ కంపెనీ పనితీరును జాగ్రత్తగా గమనిస్తున్నారు. క్రిస్ప్ అనే ఈ కంపెనీ గురించి క్రిస్ప్‌గా చెప్పాలంటే.. బాసిజానికి బై చెప్పేసింది. మొదట్లో ఈ కంపెనీకి కూడా సీఈవో ఉండేవారు. అయినా ప్రాజెక్ట్‌ల్లో ఇబ్బందులు వస్తుండేవి. అదీకాక తరచూ వేలు పెట్టడం వల్ల ఉద్యోగుల్లో అసంతృప్తి ఎక్కువైంది. బాస్ ఎంతసేపు బిజీబిజీగానే ఉండిపోవడం, ఒక పనికి ఇంకోటి అడ్డుపడటం ఇలా ఇదంతా వెనక్కులాగుడు వ్యవహారంలా అనిపించింది. ఆ తర్వాత ఉద్యోగుల్లో స్ఫూర్తి నింపడానికి ఒక్కొక్కరు ఒక్కో ఏడాది బాస్‌గా మారేవారు. ఇదీ విఫలమైంది. ఓ రోజు అందరూ కూర్చుని తీవ్రంగా ఈ వ్యవహారంపై చర్చించుకున్నారు. ఆ చర్చలు ఎంతో అర్థవంతంగా సాగాయి. అరే ఇదే ప్రతి విషయానికి ఎందుకు అప్లై చేయకూడదనుకున్నారు. అలా అప్పటి నుంచి సమిష్టిగా నిర్ణయాలు తీసుకోడం మొదలెట్టారు. ఎవరికిచ్చిన బాధ్యతల్ని వాళ్లు పక్కాగా నెరవేర్చేయడంతో మంచి ఫలితాలు వచ్చాయి. ఎవరైనా తప్పిదం చేస్తే అది సమిష్టి నిర్ణయమని అందరి మీద వేసుకుని సదరు ఉద్యోగి మీద ప్రభావం పడకుండా కాచుకుంటున్నారు. ఈ టీమ్ వర్క్, సపోర్ట్‌తో ఉద్యోగి మళ్లీ సరైన ట్రాక్‌లో పడి మరింత అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రాజెక్ట్‌పై నిర్ణయాలు, బడ్జెట్‌లను త్వరగా ఓకే చేసుకోవడంతో పని చాలా వేగంగా ముగుస్తోంది. ఉద్యోగుల జాబ్ శాటిస్ఫాక్షన్ మార్కులు (5కు 4.1) కూడా బానే పడుతున్నాయి. ఈ ఫార్ములా వల్ల ఇప్పటి వరకైతే పెద్ద సమస్య రాలేదు. స్టార్టప్ కంపెనీ కదా బానే పనిచేస్తోంది పెద్ద పెద్ద సంస్థలకు సెట్ అవ్వదు అని పెదవి విరిచేసేవారున్నారు. 'క్రిస్ప్ డీఎన్ఏ'గా పేరుబడిన ఈ ఫార్ములాను తమ సంస్థకు వాడితే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తున్నవారూ కనిపిస్తున్నారు. అయినా ఓ మాటుంది. లీడర్లెప్పుడూ ఫాలోవర్లను తయారుచేయరు.. వాళ్లను నాయకుల్లా మార్చేస్తారు. ఇప్పుడా కంపెనీలో అందరూ నాయకులే. సారీ బాస్... ఇక్కడ మీకు చాన్స్ లేదు.

సమాధి ధ్యానం

ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి ఉన్నట్టుండి విడాకులిచ్చేస్తే... అతడితో జీవితమనుకుంటే మధ్యలోనే వదిలేస్తే... ఆలోచనలు చాలా దూరం పోతాయి. అదే గతాన్ని విడిచిపెట్టేసి కొత్త జీవితాన్ని మొదలెడితే ఆశలు చాలా వరకు నెరవేరతాయి. లీయు లైజీ అనే 30 ఏళ్ల చైనా మహిళకు ఇలాంటి సందర్భమే ఎదురైంది. 19 ఏళ్లకే పెళ్లి.. 21 ఏళ్లకే పిల్లాడు.. మూడు పదులు నిండకుండానే విడాకులు. జీవితం కల్లోలమైపోయింది. ఆత్మహత్య చేసుకోవాలనన్నంత దూరం వెళ్లింది విషయం. ఏడాది పాటు పలు రకాలుగా మనసును అదుపు చేసుకున్నాక అర్థమైంది జీవితం ఎంతో విలువైనదని... అర్ధాంతరంగా ముగించకూడదని. కొత్త జీవితం మొదలెట్టింది. అంతకు ముందెన్నడూ లేనంత, అసలు గతమే గుర్తు రానంతగా మంచి రోజులు వచ్చాయి. తను సరే మరి తనలాంటి మిగతా వారి పరిస్థితేంటని ఆలోచించింది. అప్పుడే ఆమెకు ఓ ఆలోచన తట్టింది. ఆత్మహత్య ఆలోచనలతో ఉన్నవారికి సమాధి వైరాగ్యాన్ని కలిగిస్తే ప్రాణం మీద ఆశ పుట్టుకొస్తుందని మరో జీవితం మీద ప్రాణం లేచొస్తుందని భావించింది. స్మశాన ధ్యానమంటూ ఓ కొత్త ప్రక్రియతో విడాకులైన యువతలను సమాధి నిద్ర చేయిస్తోంది. ఆమె వరకు సరే... మిగతా వారికిదెలా పనిచేస్తుందో మాత్రం తెలీదు. కానీ చాలామంది ఈ ధ్యానంలో నిమగ్నమైపోతున్నారు. ఆరడుగులు తవ్విన నేలలో వరసగా పడుకోబెట్టి కాసేపు తమ గురించి, భవిష్యత్తు గురించి ఆలోచించుకోమని.... ఆ తర్వాత ప్రశాంతంగా ధ్యానించమని సెషన్లు చేయిస్తోంది. ముక్కలైన మనసులు బాగు చేసుకోడానికి విపరీతం వరకు వెళ్లాల్సిందేనా..?

తలబొప్పి సరదా...

ఆటలకు, సరదాలకు ఓ హద్దుండాలని పెద్దలంటే ఏమో అనుకున్నాం గానీ, తగాడా అనే అమ్యూజ్‌మెంట్ సరదాలాటను చూస్తే ఆ మాట తెగ యాప్ట్ అయిపోతుందనిపిస్తుంది. మరి లేకుంటే, తలబొప్పి కట్టే, పళ్లు రాలగొట్టించుకునే, ఒళ్లు కుళ్లబొడిపించుకుని మరీ సరదా తీర్చుకోవడాన్ని ఏమంటారు. అందుకే అమెరికాలో బ్యాన్ పడింది. రోలర్ కోస్టర్ రైడ్ కన్నా ప్రమాదకరమైనదిగా పేరొచ్చింది. కానీ కాస్త నిదానంగా యూరప్‌లోను, కొరియాలోను, వియత్నాంలోను తిప్పేస్తున్నారు. అయినా దెబ్బలు తింటూనే ఉన్నారు. రైడ్ ఎలా ఉంటుందంటే... గుండ్రంగా ఉండే ఓ బల్ల మీద కేవలం సీట్లు, రెయిలింగ్‌లే ఉంటాయి. తగాడా కదిలేప్పుడు పడిపోకుండా ఎటువంటి సేఫ్టీ బెల్ట్‌లు, స్ట్రాప్‌లుండవు. కాకపోతే మెత్తగా ఫ్లోరింగ్ ఉంటుంది. చుట్టూ తిరుగుతూ, కుదుపుతూ సాగుతుంది రైడ్. ఒక్కో కుదుపుకు ఎగిరి పడుతుంటారు. పడినవాళ్లు తిరిగి సర్దుకోక ముందే గిరగిరా తిప్పేస్తారు.



యార్క్‌షైర్‌కు చెందిన జోడీ మదీన్ అనే ఓ యువతి ఇలానే డాన్‌కాస్టర్‌లోని బెంట్లీ పార్క్‌లో తగాడా రైడ్‌కెళ్లింది. మధ్యలో ఎగిరిపడి రాడ్‌కు ముఖం తగిలింది. తర్వాతి రోజు ఆఫీస్‌కెళ్లి ఆరు గంటల షిఫ్ట్ చేసిన తర్వాత తెలిసింది ఆమె మెడ భాగం విరిగిందని కొన్ని రోజులు ఆస్పత్రి పాలైంది కూడా. ప్రమాదాల లిస్ట్ బానే పైన చదివేశాం కానీ మరో చాలా చాలా గమనికను చెప్పి తీరాల్సిందే. సరైన బట్టలు వేసుకోకుండా రైడ్ ఎక్కితే నవ్వులు పాలు కావాల్సిందే.

సేవ

ఆట మారింది

ఊరి నడిబొడ్డున ఉన్నా బాహ్య ప్రపంచంతో సంబంధమే లేనట్టు ఉంటారు. ఓ ఆవరణకే జీవితం పరిమితం. ఇష్టమున్నా లేకపోయినా అన్ని బంధాలు అక్కడి వారితోనే. తెలిసీ తెలియని వయస్సులో చేసిన తప్పుకు బాల నేరస్తులుగా మారి జువెనైల్ హోమ్‌లో గడిపేవారికి పరివర్తన ఎలా? పసి వయసులోనే మనసుకైన గాయాలను మాన్పే ఆసక్తి ఏది? సుదేవ్ సేవా కుటీర్ దగ్గర ఓ ఆలోచన ఉంది. అది ఆటపాటలతో పరివర్తన తేవాలన్న ఆకాంక్ష. అందుకే జువెనైల్స్ ఆవరణలో ఫుట్‌బాల్ ఆడిస్తోంది. దేశం గర్వించే క్రీడాకారులుగా మారుస్తోంది. వారి బతుకాట మారింది.

కొన్నాళ్ల క్రితం ఓ జువెనైల్ హోమ్‌లోని గ్రౌండ్‌లో. కోచ్‌లు పిల్లల కోసం ఎదురు చూస్తున్నారు. అంతలోనే 13 నుంచి 16 ఏళ్ల లోపు పిల్లలు గ్రౌండ్‌లోకి వచ్చారు. ఎక్కడైనా ఆట అనగానే పిల్లల ముఖాల్లో ఆనందం చూస్తాం. కానీ వీరి ముఖాల్లో ఏదో తెలియని బాధ. ఏదో ముభావంగా అందరూ వచ్చి మంచుతో తడిసిన పచ్చని నేలపై వరుసలో నిలబడ్డారు. ముందుగా కొద్దిసేపు కోన్స్ మధ్య పరుగెడుతూ డ్రిబ్లింగ్ చేశారు. కాసేపటికే వాళ్లలో ఏదో సంతోషం. రోజులు గడిచాయి. కోచ్‌లు ఎదురుచూడకుండానే పరుగున పిల్లలు గ్రౌండ్ కొచ్చేశారు. కేరింతలు కొడుతూ ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఈ అసాధారణ మార్పు సాధారణ బాలల్లో కాదు నేరం చేయడం వల్ల జువైనల్ హోమ్‌ల్లో గడుపుతున్నవారిలో. కాసేపు స్వేచ్ఛగా అనిపిస్తుంది. మనసు ఇరుకుగా కాక విశాలమవుతుంది. వారి భావోద్వేగాలకు ఓ వెంటిలేషన్ దొరకుతుంది. వారిలోని ప్రతి భావాన్ని వ్యక్తం చేయడానికి ఆటలే సరైన మార్గమని ఎంచుకొని వారిలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు సుదేవ్ సంస్థ వ్యవస్థాపకుడు 34 యేళ్ల గుప్తా. వారిని ప్రొఫెషనల్ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నది ఆయన కల. అలాగైనా వారు ట్రాక్ మారుతుందని ఆశ. ఫుట్‌బాల్ ఓ సమిష్టి క్రీడ. క్రీడా స్ఫూర్తి, జట్టు లక్షణం, సహకారం, ప్రణాళిక, చర్చ వంటికి ఆస్కారమిచ్చే క్రీడ. ఒకరిపై ఒకరు ఆధారపడటం, ఒకరు చేసే పని మీద జట్టంతటికీ భరోసా ఉండటం వంటివి తెలీకుండానే వారి మధ్య బంధాల్ని ఏర్పరుస్తుంది. సోదరభావాన్ని పెంచుతుంది. వారికంటూ ఓ కుటుంబం దొరుకుతుంది. ఇది సొంతవారికి దూరమయ్యామన్న బాధను, లోటును కాసేపు దూరం చేస్తుంది. నాలుగు గోడలకే పరిమితమయ్యామనే భావన నుంచి తర్వాతి రోజు ప్రాక్టీస్ మీదకు దృష్టి మరలితే కుంగుబాటుకు మందు దొరుకుతుంది. ఒంటరితనాన్ని దూరం చేస్తుంది.



ఆలోచన కలిగిందిలా...

అమెరికాలో కొందరు ఖైదీలు శిక్షా కాలం పూర్తయి విడుదలయ్యే సమయానికి గొప్ప క్రీడాకారులుగా తయారవుతున్నారనే విషయం గుప్తా తెలుసుకున్నాడు. ఇదెలా సాధ్యమని ఆరా తీస్తే జైళ్లల్లో క్రీడల్ని నేర్పిస్తున్నారని తెలిసింది. పక్కా ప్రొఫెషనల్ క్రీడాకారులుగా మారి నేర ప్రవృత్తిని విడిచిపెట్టినవారి విజయగాథలు విన్నాడు. పెద్దవారికే ఇది సాధ్యమైనపుడు బాలల విషయంలో ఇంకెంత ప్రభావాన్ని క్రీడలు చూపిస్తాయనే విషయాన్ని లోతుగా అధ్యయనం చేశాడు. ముడుచుకుపోయి ఉండే పసి మనసుల్ని త్వరగా ఆకట్టుకునే అవకాశాన్ని ఆటలిస్తాయని మానసిక నిపుణులు చెప్పారు. అందుకే ఆ పద్ధతిని భారత్‌లో అమలు చేయాలనుకున్నాడు. అలా సుదేవా సేవా కుటీర్ మొదలైంది.

ఆర్థిక దన్నుగాను

పేదరిక పరిస్థితుల వల్ల ఎక్కువగా డబ్బు కోసమే నేరాలకు పాల్పడినవారున్నారని గుర్తించాడు. డబ్బు సమస్య తీరితే నేరాలు చాలా వరకూ తగ్గుతాయి. అది ఆటల ద్వారా అయితే వారిలో దాగున్న ప్రతిభేగాక డబ్బు, కీర్తిని కూడా అందించొచ్చనుకున్నాడు గుప్తా. బాల నేరస్తులుగా విడుదలైన వారికి సమాజంలో జీవనోపాధి కష్టమౌతుంది. అందుకే సుదేవ్ సంస్థ ఆహారం, వసతి, క్రీడా శిక్షణతోపాటు వృత్తిపరమైన కోర్సులను కూడా నేర్పించాలనుకుంది. అప్పటికే విడుదలైన వ్యక్తులకే శిక్షణనిచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. ఎందుకంటే వారు కూడా ఆ వాతావరణం నుంచి వచ్చినందున అక్కడి పిల్లలను త్వరగా అర్థం చేసుకోగలరు. బెయిల్‌పై వచ్చిన ఐదుగురు బాలురకు అన్ని ఖర్చులు సుదేవానే భరిస్తూ 6 నెలల పాటు శిక్షణ ఆరంభించారు. రెండు రోజులు ఫుట్‌బాల్, ఒక రోజు యోగా ఇలా ప్లాన్ చేశారు. మరికొంతమంది బాలనేరస్తులను చేర్చుకుని అండర్-18లో రెండు టీములుగా తయారుచేసి వారిని కొన్ని స్థాయి పోటీల్లో ఆడేంతగా తయారుచేశారు. వారు ఆటలో రాణించే కొద్దీ ప్రోత్సాహక నగదును అందించేవారు. క్రమేణ వారు పరవర్తన చెంది జీవితం, సంపాదన విలువ గ్రహిస్తారని గుప్తా నమ్మకం.

ప్రస్తుతం 18 సంవత్సరాలున్న సతేందర్ రెండేళ్ల క్రితం వరకూ జువెనైల్ హోమ్‌లో ఉన్నవాడే. తను విడుదల కాగానే గుప్తాను కలిసి సుదేవ్‌లో భాగమయ్యాడు. హోమ్‌లోని పిల్లలకు, సమాజానికి మధ్య వారధిలా మారాడు. అతని గత రికార్డులను పరిశీలిస్తే తీవ్రమైన నేరచరిత్ర ఉంది. తాను హోమ్‌లో ఉన్నప్పుడు ప్రతి నిమిషాన్ని వృధా చేయకుండా వృత్తి కోర్సుల్లో శిక్షణ తీసుకోవడం వల్లే తనకీ రోజు మంచి జీవితం లభించింది. తన చీకటి రోజులు మర్చిపోడానికి ఫుట్‌బాలే కారణం. సతేందర్ ఎందరో బాలనేరస్తులకు ప్రేరణగా నిలిచాడు. జాతీయ స్థాయిలో గోల్ కీపర్‌గా ఎదిగిన వారున్నారు. ★

ఓ వన్య య



ఈ మధ్య ఓ వినూత్న యాత్ర
మొదలైంది. ఎప్పటి నుంచో ఉన్నా దీని
పెట్టుకున్నారు. అదే సేవా యాత్ర. సేవ చేయ
ప్రపంచాన్ని చుట్టి రావాలని ఉవ్విళ్లూరే మన
బుద్ధికి పనిచెప్పి ఈ మార్గాన్ని ఎంచుకుంట
సేవలందిస్తూ కొత్త ప్రాంతాలకు ప్రయాణ
ఇథియోపియాకు చెందిన గైలీ జుక్నైట్ కౌనాస్
యాత్ర చేస్తోంది. ఆమెకు ఏనుగులంటే
అంతరించిపోతున్న విషయాన్ని తెలుసుకు
సంరక్షణ కేంద్రాలకు సేవా యాత్రను మొ
ఇలా థాయ్‌ల్యాండ్ చేరింది.

ఆఫ్రికా, ఆసియా ప్రాంతాల్లో అంతరించిపోతున్న జాతిగా ఏనుగులు చేరిపోవడం ఆశ్చర్యపరిచే విషయం. వీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగమయ్యేందుకు వలంటీర్‌గా ఆసియాలోని వివిధ సంరక్షణ కేంద్రాలకు వెళుతోంది గైలి. ఆమె ఒక పోట్రెయిట్ ఫొటోగ్రాఫర్. 2015లో బిఎ ఆనర్స్ ఫొటోగ్రఫీ కోర్సు చేస్తున్న సమయంలోనే ప్రయాణాలపై ఇష్టం పెంచుకుంది. కొన్ని నెలల ప్రయాణంలోనే ఏడు దేశాలని చుట్టేసింది గైలి. ఆసియా, ఇండోనేషియా దిశగా సాగిన తన ప్రయాణంలో... ఏనుగుల అక్రమ రవాణా, జూలు, సవారీలు, సర్కస్ ఫీట్లకు సంబంధించి కఠిన వాస్తవాలను తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనైంది. వాటి దీన స్థితిని తెలుసుకుంటూ తన మేర సాయపడేలా మరో యాత్ర ప్రారంభించింది గైలి.

మాలిమి... చెలిమి

చియాంగ్ మై ఎలిఫెంట్ నేచురల్ పార్క్‌లో ఏనుగులని మాలిమి చేసుకోవడంలో తొలి పాఠాలు మొదలయ్యాయి. ఉత్తర థాయిల్యాండ్‌లోని పర్వత ప్రాంతంలో 1296లో ఏర్పడిన ఒక పురాతన నగరం చియాంగ్‌మై. ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరున్న చియాంగ్‌మైకి 60 కి.మీ.ల దూరంలో మెయ్ తెంగ్ ప్రాంతంలో వుంది ఎలిఫెంట్ నేచురల్ పార్క్. 1990లో రూపుదిద్దుకున్న ఈ నేషనల్ పార్క్‌ని ఏనుగుల అభయారణ్యంగా పిలుస్తారు. 2013లో ఈ పార్క్‌కి ఉపశాఖగా పశ్చిమ థాయిల్యాండ్‌లో 'ఇరావన్' ఎలిఫెంట్ రిటైర్‌మెంట్ పార్క్‌ని ప్రారంభించారు. సురి, కంబోడియా ప్రాంతాలల్లోనూ ఈ పార్క్‌కి సంబంధించిన శాఖలు వున్నాయి. ఏనుగులు, పిల్లులు, కుక్కలు, ఆవులతోపాటు ఇతర జంతువులకి ఇక్కడ రక్షణ, పునరావాసాన్ని కల్పిస్తారు. పర్యాటకులతోపాటు వలంటీర్లుగా ఇక్కడ పనిచేయాలనుకునే వారు డబ్బు చెల్లించి ముందుగా అనుమతి పొందాల్సి వుంటుంది.

వలంటీర్‌గా ఎంట్రీ పాస్‌తో చియాంగ్ మై నేచురల్ పార్క్‌కి చేరుకుంది గైలి. పార్క్ దగ్గరలో ఒక బంగ్లా అద్దెకు తీసుకుంది. మొదటి రోజు వలంటీర్లకు ఒక డాక్యుమెంటరీ ద్వారా ఏనుగులకు ఎలా సాయపడాలనే విషయాలని వివరిస్తారు జూ అధికారులు. వాటి ప్రవర్తనపై ముందుగా అవగాహన పెంచుకునేందుకు డాక్యుమెంటరీలు తనకి ఎంతో ఉపయోగపడ్డాయి. ఎలిఫెంట్ నేషనల్ పార్క్‌కి సమీపంలో పర్యాటకుల కోసం కేటాయించే బంగ్లాలోనే బస చేస్తోంది గైలి. అక్కడ ఉదయం ఆరు గంటలకి రోజు మొదలౌతుంది. ఉదయాన్నే లేవడం కొందరికి కష్టమే అయినా వాళ్లు లేవడానికి అలారం లాంటి వాటితో అక్కడ అస్సలు అవసరం ఉండదు. ఎందుకంటే సూర్యుడి రాకకంటే ముందే నిద్ర లేచే ఏనుగుల చిన్న చిన్న అరుపులే అక్కడ వలంటీర్స్ అందరికీ వేకప్ కాల్. ఎలిఫెంట్ నేచురల్ పార్క్‌కి చేరుకున్న వలంటీర్లని రెండు మూడు జట్లుగా విభజిస్తారు. ఆ తర్వాత ఏనుగులని రాత్రి సమయంలో వదిలే షెడ్లకు చేరుకోవాలి. వాటి విసర్జకాలని తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాలి. ఏనుగుల శరీరాన్ని శుభ్రం చేయడం, వాటి ఆహారం, అల్పాహారానికి పండ్లు, కూరగాయల్ని కట్‌చేసి వాటిని కొన్ని వాహనాల్లో ఎక్కించడం, గాయపడిన వాటికి కట్టుకట్టడం వంటి పనులు కొన్ని రోజుల తర్వాత అదనంగా చేయాలి. వీటన్నింటినీ గైలీ ఉత్సాహంగా చేసింది. ఎప్పుడూ జూల్లో బయట నుంచి కాసేపు చూసిన దానికి... ఇలా నిత్యం వాటితో గడుపుతూ ప్రతి విషయాన్ని దగ్గరగా చూసిన దానికి చాలా వైరుధ్యం ఉందని అర్థమైంది.

మారిపోవా

మావటి...

అక్కడ మావటి వృత్తిపై స్థా
తరతరాలుగా ఇదే వృత్తిలో కొనసా

ఇదీ కష్టం

పెద్దలూ ఇష్టపడుతుంటారు.
బలహీనమైనవేననేది ఒక నివే

ొత్త

్ శైలి
ప్పుడో పేరు
లనే హృదయం,
ున్న వారెవరో తమ
ున్నారు. వలంటీర్‌గా
ాలు చేస్తున్నారు.
కూడా ఇలానే ఓ వన్య
ప్రాణం. అవి
న్న గైలీ వాటి
ందలెట్టింది.

ఏనుగుల మాలిమే
కాదు మంచి మిత్రురాలిగా
ని అనిపించింది.

ంబారీల కష్టాలు

ికులకు అంత గౌరవం లేదు.
ుగుతున్న వారి ఆర్థిక స్థితిలో



ఏనుగు అంబారీ ఎక్కడమంటే పిల్లలే కాదు ంవారీ ఏనుగుల్లో 80 శాతం ిక. వాటిపై అమర్చే చెక్క



ఎలాంటి మార్పులూ లేవు. కానీ ఏనుగుల సంరక్షణ ఎంత ఉన్నతమైందో వారికి తెలియజెప్పి స్థానికుల్లో గుర్తింపు తీసుకురావడమనే విషయంలో గైలీ యాత్ర ఉపయోగపడింది. ఓ విదేశీయురాలు అంత దూరం నుంచి వచ్చి తాము చేసే పనుల్ని చేయడం మావటివారికి కొత్త ఉత్సాహాన్ని అందించింది. ఏనుగుల గుంపు వెనుకే ఆమె మట్టి బట్టలతోనే తిరుగుతుండటం చూసి స్థానికులు ఆశ్చర్యపోయేవారు. మావటి వారి కుటుంబాలతో కలిసిపోవడం, వారి పిల్లలతో ఆడుకోవడం ఇవన్నీ కూడా కొత్త అనుభూతుల్ని మిగిల్చాయి గైలీకి. అక్కడి పార్క్‌లో మావటి కుటుంబాల పిల్లలకి చదువుకునే అవకాశం కల్పించడాన్ని గమనించింది గైలి. ఇదో మంచి పరిణామమని వీరికి మరింత సాయ పడేందుకు ముందుకు రావాలని తన బ్లాగ్‌ల ద్వారా కోరుతోంది.

థాయిల్యాండ్‌లో ఏనుగుల సంరక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించిన సాంగ్డుయెన్ 'లెక్' చైలెర్ట్‌ను కలిసే అవకాశం గైలీకి దొరికింది. ఆమె రూపొందించిన డాక్యుమెంటరీలే కాదు ఆమె ప్రసంగాలు గైలీని కట్టిపడేశాయి. ఆలోచనలో పడేశాయి. తన యాత్ర ఉద్దేశం సరైందని మరింత అంకితభావంతో వన్య సేవా యాత్రను కొనసాగించాలని నిర్ణయించుకుంది. చైలెర్ట్‌కు ఎలిఫెంట్ విస్పరర్ అని పేరు. ఎంత భారీ ఏనుగునైనా తన సంజ్ఞలతో మాలిమి చేసుకుంటుందని కథలుగా చెప్పుకుంటారు. ఈ విషయం గైలీలో ఆసక్తిని రేకెత్తించింది. హింసించకుండా మదపుటేనుగుల్ని సైతం కట్టడి చేయడం ఆశ్చర్యపరిచింది. తాను కూడా ఆమెలా ఆ టెక్నిక్ పట్టేయాలని ప్రయత్నించింది. ఈ విషయం గురించే చైలెర్ట్‌తో ఎక్కువగా మాట్లాడేది. హింసతో లొంగదీసుకోవడానికి చెలిమితో మాలిమి చేసుకోవడానికి మధ్యనున్న తేడాను స్పష్టంగా తెలుసుకుంది. చెరువులో ఏనుగుల ఆటల్ని చూస్తూ బ్రేక్‌ఫాస్ట్ చేయడం, బుజ్జి ఏనుగు గున్నలు చుట్టుముడితే మేత వేయడం, ఏనుగుల మందగమనాల్ని చూస్తూ సాయంత్రాలు కరిగిపోవడం వంటివి గైలీకి బెస్ట్ సమయాలు. అన్నింటి కన్నా హైలెట్ వాటిని నది దగ్గరకు తీసుకెళ్లి స్నానం చేయించడాలు. గైలీ బృందమేమో బకెట్లతో నీళ్లను విసురుతుంటే కొన్ని ఏనుగులు వాటి తొండంతో నీటిని విసురుతూ వీళ్లను ఆటపట్టిస్తుండేవి. ఇదో సరదా ఆటలా ఉండేది. కాబూ వంటి ఏనుగుల పేర్లు ఫేవరెట్ పదాలు, పిలుపులైపోయాయి. సాయంత్ర సమయాల్లో చిక్కటి కాఫీ, రుచికరమైన స్థానిక వంటకంతో పాటు కొన్ని ఫొటో బుక్స్ ఇస్తారు. వాటిని ఆస్వాదిస్తూ ఏనుగుల గురించి మరిన్ని ఆసక్తికర వివరాలు తెలుసుకోవడం, మధ్య మధ్యలో తనకు బాగా అలవాటైన ఏనుగు అరుపులకు స్పందించడం, లాంజ్‌లో కూర్చుని చేతులూపి హాయ్ చెప్పడం గైలీకి ఇష్టమైన నిత్యకృత్యం. పనిలో పరధ్యానంగా ఉంటే వాటి చెవుల్ని తటపటలాడించి వాటివైపు చూసేలా ప్రవర్తించడం, తొండంతో దగ్గరకు లాక్కోవడం వంటివి ఆమెను భావోద్వేగానికి లోనుచేసేవి. గాయాలకు చికిత్స చేస్తున్న సమయంలో ఏనుగులు తమను కృతజ్ఞతగా చూడటాన్ని స్పష్టంగా గమనించిన గైలీకి ఓ సందర్భంలో కళ్లలో నీళ్లు తిరిగాయి. అలా వాటితో ఆమె బంధం మరింత బలపడిపోయింది. అందుకే వియత్నామ్‌తోపాటు భారత్, శ్రీలంక, లావోస్, కంబోడియా, ఇండోనేషియా అనేక శిక్షణ శిబిరాల్లో మగ్గుతున్న ఏనుగులకు తన సేవా కార్యక్రమాల్ని కొనసాగించనుంది గైలి.

- అద్దేపల్లి శర్వాణి



కుర్చీలు సుమారు ఎనభై కిలోల బరువుంటాయి. మావటితో పాటు అంబారీ ఎక్కేవారిని మోయడం వీటికి అధిక భారమే. అత్యధిక ఉష్ణోగ్రతల్లో రోజుకు పది గంటలకి పైబడి ఇవి పనిచేయడంతోపాటు పోషకాహార లోపం కారణంగా ఇవి ఎక్కువగా చనిపోతున్నాయి. 1980 కంటే ముందు థాయిల్యాండ్‌లో ఇలాంటి దృశ్యాలే ఎక్కువగా కనిపించేవి. టేకు దుంగల లోడింగ్‌లో ఎక్కువ గంటలు వీటిని పనికి ఉపయోగించేవారు. అయితే 1989లో థాయిల్యాండ్ ప్రభుత్వం ఈ అక్రమాలపై నిషేధాన్ని విధించింది. ప్రస్తుతం ఇలా కాపాడబడిన 71 ఏనుగులకి పార్క్ ఆశ్రయం కల్పిస్తోంది. అయినా చాలావాటి పరిస్థితిలో మార్పు లేదు. ప్రపంచ జంతు సంరక్షణ సంస్థ నివేదికల ప్రకారం థాయిల్యాండ్‌లోని వివిధ ప్రాంతాల్లోని 118 శిబిరాల్లో 1688 ఏనుగుల్ని పెద్ద పెద్ద ఇనుప సంకెళ్లతో బంధించి సవారీలు, ప్రదర్శనలకి ఉపయోగిస్తున్నారని తేలింది. ప్రదర్శనల కోసం ఇచ్చే శిక్షణలో పదునైన వస్తువులతో గుచ్చడం ద్వారా అవి తీవ్రంగా గాయపడుతున్నాయి. ప్రేక్షకుల నుండి చప్పట్లు అందుకునే ప్రతి సర్కస్ ఫీట్ వెనుక అవి ఒక భయానకమైన చిత్ర హింసకి గురవుతాయనేది వాస్తవం.



నిరీక్షణ

వీధివీధంతా జనసందోహం పని పరుగులపడి
రోడ్డొడుసుకుంటూ నిస్తేజంగా ప్రవహిస్తుంది!
సమూహాల్లైనా ఏకాకులనైనా దాహంతో
మండించే ఎండపొడ వదిలిపెట్టడంలేదు!
గాలి సైతం వేడెక్కితాకి ఊఫ్ ఊఫ్
మనిపిస్తూ శ్రామిక స్వేదం తడుముతుంది!
తూర్పు నుండి పడమటకు వాలి ఆనాటికి
ఉద్యోగం ఘనంగా ముగించాడు సూర్యుడు!
బతుకు మెతుకు మెతుకులాటలో అలిసి ఆగమై
చంద్రుడి రాకతో చల్లబడే క్షణం కోసం గూళ్లకు
వేవేగంగా ఎగిరి పోతున్నారు... శ్రమసందోహం!
భార్యా పిల్లా తల్లిదండ్రుల్తో వెన్నెలనాస్వాదించే వీలెక్కడ
నిత్య వసంతం అనుభవానికిరాని తప్పుతక్కెడ దౌర్భాగ్యం
కావల్సినంత పండు వెన్నెల రసం పొందని దీనత్వం !
రేపటి సూర్యుని రాకడకై తరాల అసమ నిరీక్షణలో
శాంతికి విశ్రాంతికి కంటినిద్దుర కదా పెద్ద రక్ష!
భవిష్యత్ భద్రతకు సరికొత్త అధ్యాయ సృష్టి కోసం
మనిషి మనిషికి కొంగ్రొత్త ఊపిరిపోసేందుకు
రేపు చాన్నాళ్లుగ నిత్యం ఎదురు చూస్తూనే ఉంది!
జెండాలు పట్టి దండాలు పెట్టి కలల కొమ్మలు పాతుతామని
ఎరలు విసిరి వలలలుపట్టేలా ట్రాఫిక్ జాంచేసి వస్తున్నారు వారు!!

-ఎల్ రాజాగణేష్
9247483700

కాకుల కుట్ర

కాకులన్నీ గోలగోలగా
అరుస్తూ
ఆవురావురంటున్నాయి
నిన్న మొన్నటి వరకూ
పూరిళ్లల్లో పెణకల కింద
పేదలు దాచుకున్న తిండి
గింజల్ని
కాజేసి కడుపు నింపుకునేవి

కానీ ఇప్పుడు తినడానికి
తిండిలేని
రైతు దిక్కుతోచని స్థితిలో
కూలీగా మిగిలిపోయి
పని దొరక్క మాదాకబళం తల్లీ
అని ఆక్రందిస్తున్నాడు
అలాంటి రైతులకు
భూములెందుకని
కాకులన్నీ కలసి కట్టుగా
కుట్రచేసి అభివృద్ధి జపంతో
దళారీ అవతారమెత్తేసి
లాక్కున్నాయి వాటిని
అభయ హస్తం చూపిస్తూ
కమీషన్ల మేత కోసం
ఆరాటపడుతూ చుట్టేసాయి
ఈ భూగోళాన్నంతటినీ
పెట్టుబడులు పెట్టండంటూ
గద్దల ముందు సాష్టాంగాలు
పడుతూ వేడుకుంటున్నాయి

అయితే ఈ దళారీ కాకుల కన్నా
గద్ద మరింత తెలివైంది
ప్రజల రక్తం ఎంత
రుచిమరిగినా
తీరని దాహంతో ఉంది

శ్రమశక్తి ఎక్కడ
చవగ్గా దొరుకుతుందో?
కార్మిక చట్టాలెక్కడ
చట్టుబండలౌతాయో?
అక్కడే కట్టలు కట్టలుగా
రెక్కలు కట్టుకుని వాలడానికి
ఎప్పుడో సిద్ధమైపోయింది
ప్రపంచ పెట్టుబడి గెద్ద

దళారీ కాకుల సాయంతో
అందమైన ముసుగు వేసుకుని
వామనుని మూడోపాదంలా
జనం నెత్తిన గద్ద అడుగేస్తోంది

సామాన్యుడి చావుకేక
వాటి వికటాట్టహాసాల మధ్య
గాలిలో కలిసిపోతోంది.

- బెందాళం క్రిష్ణారావు
9493043888



వన్య లోకం



- ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని మార్చి 3న జరుపుకుంటారు.
- మనుషుల కంటే ఆవులలో స్నేహం చాలా గొప్పగా ఉంటుంది.
- సాధారణంగా పులులు వేరే జంతువుల మీద కాక దూరంలో ఉన్న వేరే పులులతో సంభాషించడానికే అవి గర్జిస్తాయి.
- పెంగ్విన్లు జీవిత భాగస్వామికి గులకరాయితో తమ ప్రేమను వ్యక్తం చేస్తాయి.
- నార్వేలో పెంగ్విన్‌ను వీరుడుగా, యోధుడిగా చూస్తారు.
- దాదాపు ఆడ సింహమే 90 శాతం వేటాడుతుంది.
- ఒక ఏనుగు దంతమే దాదాపు 9 పౌండ్లు ఉంటుంది.



- చైనాలో పాండాను చంపితే మరణశిక్ష విధిస్తారు.
- మనిషిలాగే ఎలుకలకూ గిలిగింతలు పెడితే నవ్వుతాయి.
- టార్డిగేట్స్ అనే సూక్ష్మజీవులు శూన్యంలోను మనుగడ సాగిస్తాయి.
- జింక పిత్తాశయాన్ని కలిగి ఉండదు.
- సముద్రపు గుర్రాలు ప్రయాణం చేసేటప్పుడు ఇతర గుర్రాల తోక పట్టుకుని అనుసరిస్తాయి.
- మనుషులకు వేలిముద్రలలాగో కుక్కలకు నాలుక ముద్రలలా విభిన్నంగా ఉంటాయి.
- సీతాకోకచిలుక తన పాదాలతో మకరందాన్ని గుర్తిస్తుంది.

- ఉడుతలకు పండుని కొంచెం తిని పక్కన పెట్టి మర్చిపోయే లక్షణం ఉంది. అలా మరచిపోయిన పండ్ల ద్వారా ఏర్పడిన చెట్లు వేల సంఖ్యలో ఉన్నాయి.
- కొన్ని ఉడుతలు వదిలి పెట్టిన పిల్లలను వేరే ఉడుతలు సాకుతుంటాయి.
- ఆఫ్రికాలోని ఓ రకం సీతాకోకచిలుకకు శరీరంలో విషం ఉంటుంది. ఆరు పిల్లులను చంపేంత విషం కలిగి ఉంటుంది.

- పచ్చని ప్రదేశాలలో ఎకరానికి సగటున 50 వేల సాలెపురుగులు ఉంటాయి.
- చీమలు నిద్రపోవు. వాటికి ఊపిరితిత్తులు ఉండవు. శరీరం మీదున్న చిన్న చిన్న రంధ్రాల ద్వారా అవి ఊపిరి తీసుకుంటాయి. రంగులేని రక్తం ఓ గొట్టం లాంటి గుండె ద్వారా తల నుంచి కిందకు మళ్లీ వెనక్కు సరఫరా అవుతుంటుంది.



- తాబేళ్లు ఊపిరిని తమ పైనుండే బుట్టల ద్వారా పీల్చుకుంటాయి.
- దాదాపు ధ్రువపు ఎలుగుబంటులన్నీ ఎడమ చేతి వాటం కలవే.
- ఊసరవెల్లులు గుడ్డివైనా కూడా పరిసరాలకు అనుగుణంగా తమ రంగును మార్చుకోగలవు.

- మొట్టమొదట అన్ని రకాల కంగారూలు చెట్ల మీదే నివసించేవట. నేడు మాత్రం చెట్ల మీద నివసించేవి కేవలం 8 రకాలు మాత్రమే ఉన్నాయి.
- వడ్రంగి పిట్ట దేనినైనా తినేటప్పుడు సెకనుకు 20 సార్లు పొడిచి తింటుంది.
- ఫెర్రేట్స్ (ముంగిస లాంటి జంతువు) రోజుకు దాదాపు 20 గంటలు నిద్రపోతుంది.
- టెక్సాస్‌లోని బ్రాకెన్ గుహలో దాదాపు 2 కోట్ల గబ్బిలాలుండొచ్చని అంచనా.

- బట్టలు పాడుచేసే చిమటలకు పొట్ట ఉండదు.
- పిల్లులు కేవలం ఏడు వేల ఏళ్ల నుంచే మనుషులతో బాటు ఇళ్ళలో నివసిస్తున్నాయి.
- తేనెటీగ జాతి భూమ్మీద దాదాపు 3 కోట్ల సంవత్సరాల నుంచీ ఉంది.
- పిల్ల గుర్రాలు పుట్టిన కొద్ది గంటల్లోనే నడువటమే గాక పరుగెత్తుతాయట.





- స్వీడన్‌లో కుందేలకు జంపింగ్ పోటీలు పెడతారు. దానినే కానిన్‌హోప్పింగ్ (kaninhoppning) అంటారు.
- నీటి ఏనుగు మొసలిపై కూడా ఎదురు తిరుగుతుంది.

- ఒక సీతాకోక చిలుక 12 వేల కళ్ళను కలిగి ఉంటుంది.
- పెంగ్విన్‌లు నీళ్ల బయటకు 6 అడుగుల ఎత్తుకు ఎగరగలదు.
- నత్తలు మూడేళ్లపాటు అలానే నిద్రపోగలవు.
- నీలి తిమింగలం నాలుక బరువు ఏనుగు కన్నా ఎక్కువే.

కథ

పరీక్ష

డా. యం. ప్రగతి
9440798008



మధ్యాహ్నం సంతకం చేయడానికి హెడ్ మాస్టర్ గదిలోకెళ్ళాను. "నీకు టెన్త్ క్లాస్ ఇన్విజిలేషన్ డ్యూటీ వేశారయ్యా." అంటూ ఆర్డర్ కాపీ అందించారు హెచ్.ఎం. గారు. ఆ కాపీ అందుకుంటూ ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యాను. విద్యార్థిగా ఎన్నో పరీక్షలు రాసిన నేను మొట్టమొదటిసారి ఇన్విజిలేటర్ గా చేయబోతున్నాను. ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది. హెచ్.ఎం. గారికి ధన్యవాదాలు చెప్పి స్టాఫ్ రూమ్‌లోకొచ్చి కూర్చున్నా. ఒక్కసారిగా నేను రాసిన పరీక్షలన్నీ గుర్తొచ్చాయి.

● ● ●

సరిగ్గా పదేళ్ళ క్రితం పబ్లిక్ పరీక్షలు టెన్త్ క్లాసు పరీక్షల రూపంలో ఎదురయ్యాయి నాకు. జంబ్లింగ్ విధానం వల్ల నేను చదువుతున్న స్కూలు కాకుండా వేరే సెంటర్ పడింది. పరీక్షలు రేపు మొదలవుతాయనగా ముందు రోజు రాత్రి పది దాటినా ఇంకా చదువుతున్నా. "చదివింది చాల్లేరా. రాత్రంతా జాగారం చేస్తే, రేపు పరీక్ష హాల్లో నిద్రపోతావు. పోయి పడుకో, పొద్దున్నే లేచి చదువుకుందువు గాని." నాన్న మాటలతో 5 గంటలకు అలారం పెట్టుకొని పడుకున్నాను. 5 నుంచి 7 దాకా చదువుకొని, ఆతర్వాత రెడీ అయి, టిఫిను తిని బయల్దేరటానికి బోలెడు టైము వుంటుంది కదా అనుకున్నాను. పరీక్ష తొమ్మిదిన్నరకు. హఠాత్తుగా మెలకువ వచ్చి చూస్తే ఉదయం తొమ్మిది దాటింది. "ఇదేంటి ఇలా నిద్రపోయాను? అలారం ఎందుకు మోగలేదు?" చూస్తే గడియారం రెండు గంటలకు ఆగిపోయింది. "అమ్మా, నాన్నా! మీరైనా నన్ను లేపొచ్చు కదా?" అరుస్తూనే గబగబా రెడీ అయ్యాను. సైకిల్ తీయబోతే టైరు పంచరు. "ఓరి భగవంతుడా, ఇప్పుడేం చేయాలి?" సైకిల్‌ను తోసుకుంటూ పరిగెత్తుకెళ్ళి పంచరేయించుకొని సెంటర్ కు దౌడు తీశా. అప్పటికే తొమ్మిదిన్నర దాటి ఐదు నిముషాలు. గేటు దగ్గరే వాచ్‌మెన్ కాబోలు అడ్డుకున్నాడు. "హాల్ టికెట్ ఏదీ? నంబరెంత?" హాల్ టికెట్ కోసం జేబులో చేయి పెట్టాను. ఒక్కసారిగా షాక్. హాల్ టికెట్ దొరకలేదు. షర్టు జేబులు, ప్యాంటు జేబులు మొత్తం వెతికా, ఎక్కడా లేదు. "ఓర్నాయనో, హాల్ టికెట్ ఇంటిదగ్గరే మరచిపోయా." వాచ్‌మెన్ ను బతిమలాడటం మొదలు పెట్టా. "సార్సార్! హడావుడిలో హాల్ టికెట్ ఇంటిదగ్గరే మరచిపోయా. నా నంబరు చెప్తాను. ఈ ఒక్కరోజుకూ పరీక్ష రాయనియ్యండి సార్, రేపు తెచ్చి చూపిస్తా." ఎంత బతిమాలినా అతను వినిపించుకోలేదు.

"సార్.....సార్......సార్..."

"రేయ్ పోరా! హాల్ టికెట్ ఎట్ల మరచిపోతావురా వెధవా, అదేమన్న పరీక్షలు రాసే మొహమేనా?" ఒక్క తోపు తోశాడు. ధబీమని కింద పడ్డా.

"ఏమైందిరా?" అమ్మ గొంతు. కళ్ళు నులుముకొని చూస్తే ఇంట్లో మంచం మీద నుంచి కింద పడిన నేను. శబ్దానికి అమ్మ పరిగెత్తుకొచ్చింది. "ఆర్నీ, ఇదంతా కలా, బతికిపోయా!" టైము చూస్తే నాలుగూ నలభై అయిదు. అయినా ఇలాంటి కలవచ్చిందేమిటి నాకు. అన్యమనస్కంగానే లేచి చదువుకొని, రెడీ అయి పరీక్షకెళ్లా. కలలో కనిపించిన అవాంతరాలేమీ లేకుండా పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగిపోయింది.

రెండవ రోజు.... నిశ్శబ్దంగా పరీక్ష జరుగుతోంది. పరీక్ష హాలు గంభీరంగా వుంది. హఠాత్తుగా స్క్వాడ్ వచ్చింది. స్క్వాడ్ అధికారులు

చెక్ చేస్తుండగా నా స్నేహితుడు గోపీకి దగ్గరలో పేపర్ వుండ పడిపోయి వుంది. అదేమీ గమనించని గోపీ తలొంచుకొని పరీక్ష రాస్తున్నాడు. అధికారులు గోపీని లేపి, "ఇది నీదేనా?" అంటూ నిలేశారు. "లేదు సార్, నాది కాదు. అసలు నేనా పేపర్ను చూడనే లేదు." గోపీకి ఏడుపొకటే తక్కువ. కానీ అధికారులు వినిపించుకోలేదు. బుక్ చేశారు. గోపీ కాళ్ళావేళ్ళా పడ్డాడు. చివరికి ఆ చిట్టీలో చేతిరాత, విషయం గోపీ పేపర్‌తో పోలకపోవడంతో వదిలేశారు. కానీ ఈ

హడావుడిలో గోపీకి అరగంట పైన టైం వేస్తు, అంతకు మించిన టెన్షను. అటు తర్వాత పెద్ద ఇబ్బందులేమీ లేకుండా పరీక్షలు పూర్తయ్యాయి. నేను మంచి మార్కులతో టెన్త్ పాసయ్యాను.

ఆ తర్వాత ఇంటర్ పరీక్షలు. టెన్త్‌లో ఫెయిలయిన నా సీనియర్ రమణ ఇంటర్లో నాతో పాటు చేరి, పరీక్షలు రాస్తున్నాడు. నా ఖర్మ కొద్దీ నా వెనుకే వాడి నంబరు. మొదటిరోజు ఇంగ్లీషు పరీక్ష. వెనకాలనుంచి పెన్నుతో పొడుస్తున్నాడు వాడు. నేను పట్టించుకోకుండా నాపాటికి నేను రాసుకుంటూ పోతున్నాను. "రేయ్, కాస్త చూపించరా!" నేను వినిపించుకోక పోయేసరికి ఇంకా రెచ్చిపోయాడు. "బయటకు పోయినాక నీ సంగతి చెప్తా చూసుకోరా!" ఎందుకొచ్చిన గొడవలే అని నేనూ భయపడిపోయి కాస్తకాస్త చూపించసాగాను. ఓ వైపు ఇన్విజిలేటర్ హూంకరింపు. "రేయ్ క్వశ్చన్ పేపర్ అడ్డంపెట్టి రాయి. చూపిస్తే ముందు నీ పేపర్ లాక్కుంటా జాగ్రత్త." ఇంకోవైపు రమణగాడి బెదిరింపు. బరువుగా సాగింది పరీక్ష. మరుసటిరోజు ఓ పెద్ద హాల్లో పరీక్ష. ఇద్దరు ఇన్విజిలేటర్లు డ్యూటీ చేస్తున్నారు. ఆన్సర్ పేపర్లు, ప్రశ్నా పత్రాల పంపిణీ పూర్తవడం ఆలస్యం మాటల్లో పడ్డారు. "నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూశావా?" "ఏం మ్యాచ్ లే, అంతా చప్పగా వుంది." "అనవసరంగా సచిన్ సెంచరీ మిస్ చేసుకున్నాడు." మిస్సయిన సచిన్ సెంచరీ గురించి, ఓడిపోయిన మ్యాచ్ గురించి ఒకటే వ్యాఖ్యానాలు. ఒకడెవడో ధైర్యం చేసి అన్నాడు, "మెల్లగా మాట్లాడుకోండి సార్!" రాయడానికి ఇబ్బందిగా వుంది." "సర్లేవోయ్, ఆటికి నువ్వొక్కడివే పరీక్షలు రాస్తున్నట్టు." ఏమాత్రం మాటలు ఆగలేదు. తిట్టుకుంటూనే పరీక్ష పూర్తి చేశాము. ఇంకోరోజు ఓ లేడీ ఇన్విజిలేటర్. ఆఖరి గంట మోగడానికి అరగంట ముందు నుంచే తొందర పెట్టసాగింది. "ఏయ్ కానివ్వండి. ఎంతసేపు రాస్తారు? దారాలు కట్టండి, పేపర్లివ్వండి." అంటూ ఒకటే హడావుడి పెట్టేసింది. ఆ కంగారులో రాయాలనుకున్నది కూడా సరిగ్గా రాయలేకపోయా. అలా అనేక వింత వింత అనుభవాలతో డిగ్రీలోకి ఎంటరయ్యా! అక్కడ మరిన్ని అనుభవాలు నాకోసం ఎదురు చూస్తున్నట్టు నాకేం తెలుసు?

ఒకానొకరోజు, పరీక్ష హాల్లో గంభీరమైన వాతావరణం నెలకొని వుంది. అందరూ తలలు దించుకొని సీరియస్‌గా పరీక్ష రాసుకుంటున్నారు. ఉన్నట్టుండి, గట్టిగా సెల్‌ఫోన్ మోగిన శబ్దం. అందరూ ఉలిక్కిపడి శబ్దం వచ్చిన వైపు చూశారు. అది ఇన్విజిలేటర్ గారి జేబులోంచి వస్తోంది. బహుశా ఆయన రింగ్ టోన్ అందరూ వినాలని కాబోలు, మోగిన రెండున్నర నిమిషాలకు ఫోన్ తీసిన ఆ మహానుభావుడు గంటన్నర వరకూ మాట్లాడటం ఆపలేదు. ఫోన్లోనే షేర్ మార్కెట్ గురించి ఎంక్వయిరీ. ఏ షేర్లు ఎంత రేటులో వున్నాయి? ఏవి కొనాలి, ఏవి అమ్మాలి? పరీక్ష పూర్తవుతున్నా ఆయన గారి షేర్ల గొడవ పూర్తి కాలేదు. ఇంకోరోజు ఒకే రూంలో ఇద్దరు మహిళా ఇన్విజిలేటర్లు డ్యూటీలో వున్నారు. "ఈ చీరెక్కడ కొన్నారు మేడం? చాలా బాగుంది." ఒకామె ప్రశ్న. "ఇది మొన్నామధ్య మా ఆయన హైదరాబాదు పోయినప్పుడు తెచ్చారు. పన్నెండు వందలు!" చీరావిడ బడాయిగా సమాధానం చెప్పేసరికి మొదటి మేడం భరించలేక పోయినట్లుంది. "అవునా, ఇలాంటిదే మా అక్క బెంగుళూరులో తెచ్చుకుంది. వెయ్యి రూపాయలేనంట!" "అదే ఎలా వుంటుంది? వేరే మెటీరియల్ వుంటుందిలే! ఈమధ్య ఇమిటేషన్స్ చాలా తక్కువకే వస్తున్నాయి." తనను తగ్గించడం నచ్చలేదామెకు. వాళ్ళ వాళ్ళ గొప్పలు చెప్పుకుంటూ, ఒకరినొకరు దెప్పుకుంటూ, మాట్లాడుకుంటుంటే పరీక్ష రాయడం ఆపి విద్యార్థులందరూ నోళ్ళు వెళ్ళబెట్టి వాళ్ళవైపే చూస్తున్నారు. ఇలా అనేక వింతలు, విడ్డూరాలతో నా విద్యార్థి జీవితంలో పరీక్షలన్నీ విజయవంతంగా ముగించాను.

ఈ అనుభవాలన్నీ ఒక్కసారిగా కళ్ళముందు మెదిలి, నేను ఇన్విజిలేటర్‌గా చేసేటప్పుడు ఇలాంటి పనులేవీ చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఇంటికెళ్ళగానే ఇన్విజిలేటర్ల కిచ్చిన సూచనలన్నీ ఆసాంతం శ్రద్ధగా చదివి మననం చేసుకున్నాను.

• • •

పరీక్షరోజు గంటముందే సెంటర్‌కు చేరుకొని ఛీఫ్ సూపరింటెండెంట్ దగ్గర రిపోర్ట్ చేశాను. లాటరీ ద్వారా నాకు అలాటయిన రూముకు ఎగ్జామ్ మెటీరియల్‌తో వెళ్ళాను. ఇప్పటిదాకానే రాసిన పరీక్షలన్నీ ఒక ఎత్తు, ఇప్పుడు నేను ఎదుర్కొనబోయే పరీక్ష మరో ఎత్తు. అన్నిటికంటే విషమ పరీక్షను ఎదుర్కోబోతున్నట్లు నాకప్పుడు తెలియలేదు.

ఆన్సర్ పేపర్లు పిల్లలకిచ్చి వివరాలు నింపమని చెప్పి "ఎవరి దగ్గరైనా కాపీలుంటే ఇచ్చేసేయండి. మళ్ళీ దొరికారంటే నా బాధ్యత లేదు." "మా కాడేమీ లేవు సార్!" సిన్సియర్‌గా చెప్పారు. బెల్ కాగానే ప్రశ్నాపత్రాలు ఇచ్చేసి, సంతకాలు చేస్తున్నా. ఇంతలో కిటికీలోనుంచి ఓ పేపర్ వుండ లోపలి దూసుకొచ్చి పడింది. "రేయ్, ఎవర్రా బయట...?" నాకెవరూ కనిపించలేదు. పేపరుండ తీసేసి, మరింత జాగ్రత్తగా డ్యూటీ చేస్తున్నాను. లాస్ట్ బెంచ్‌లోనుంచి ఒకడు మెల్లగా కిందికి వొంగి ప్యాంట్ మడతల్లోనుంచి కాపీ పేపర్ తీస్తున్నాడు. వాడి దగ్గర ఆ కాపీ లాక్కొని, "మళ్ళీ గనక తీశావంటే బుక్ చేసి పారేస్తా!" నాబెదిరింపులు అక్కడ పని చేయలేదు. నేనక్కడుండగానే ముందరి వైపు మరొకడు కాపీ తీసాడు. వాడి దగ్గరికి వెళ్తుంటే ఇంకొకడు తలుపు దగ్గర ఆన్సర్ పేపర్ క్రింద పేపర్ పెడుతున్నాడు. ఓవైపు బయటనుంచి పేపర్లు పడుతూనే వున్నాయి. మరోవైపు పిల్లవెధవల దగ్గర కూడా తీసేకొద్దీ కాపీలు పుట్టుకొస్తూనే వున్నాయి. ఏం చేయాలో పాలుపోవడం లేదు నాకు. బుక్ చేద్దామంటే ఎందర్నని చేయాలి? పైగా వాళ్ళ భవిషత్తు పాడవుతుందేమోనని ఓ సాఫ్ట్ కార్నర్. గొంగట్లో కూర్చుని వెంట్రుకలేరుతున్నట్లు అనిపించింది నాకు. ఒకడైతే ఏకంగా పుస్తకం పెట్టి రాస్తున్నాడు. అరచి వాడి దగ్గర బుక్ లాగేసుకున్నా. వాడు నా వైపు నిర్లక్ష్యం, అహంకారం మేళవించిన చూపొకటి చూశాడు. నేను పరీక్షలు



రాసే రోజుల్లో మూడు గంటలు ఎలా గడిచేదో తెలిసేది కాదు, కానీ నేడు క్షణక్షణం బరువుగా గడుస్తున్నట్టు, ముళ్ళమీద కూర్చున్నట్టు తోస్తోంది. ఇంతలో ఎక్కడినుంచో "స్క్వాడ్! స్క్వాడ్!" అని గట్టిగా కేకలు. స్క్వాడ్ తనిఖీ సమయంలో పిల్లలు జాగ్రత్త పడ్డారు. ఎవరూ దొరకలేదు. ఆతర్వాత మళ్ళీ మామూలే.

అతి కష్టంమీద పరీక్ష ముగిసాక, పిల్లల ఆన్సర్ షీట్లు తీసుకెళ్ళి ఛీఫ్‌కు అందజేసి స్టాఫ్ రూంకి చేరాను. స్టాఫ్ రూంలో అప్పటికే కొంతమంది ఇన్విజిలేటర్లు చేరి మాట్లాడుతున్నారు. ఓ మాస్టారితో నా బాధ చెప్పుకున్నాను. "ఏంటి సార్, ఇంత అధ్వానంగా పరీక్షలు? మరీ ఇంత బరితెగించి కాపీలు కొడుతున్నారేమిటి? ఎవరూ ఏమీ చేయలేరా", "భలేవారే సార్ మీరు! కొత్తగా ఇన్విజిలేషన్ చేస్తున్నారా? ఇక్కడిదంతా మామూలే." చాలా క్యాజువల్‌గా అన్నాడాయన. ఓ మహిళా టీచరు అందుకున్నారు, "ఓ వైపు అధికారులు సెంట్ పర్సెంట్ ఫలితాలు రావాలంటారు. మన పిల్లల స్టాండర్డ్స్ మనకు తెలియనివా? అందుకే చూసీ చూడనట్లు వుండాలి. రిజల్ట్ లో తేడా వస్తే మనకే కదా పనిష్మెంటు." ఆమె మాటల ద్వారా సెంటర్ల మధ్య అవగాహన వున్నట్లు అర్థమైంది. "అవునూ, సర్పంచిగారి కొడుకు కాన్పించి బుక్కు పీక్కుంది నువ్వేనా? గట్టోడివేనప్పో నువ్వు." ఓ సీనియర్ మాస్టారు నర్మగర్భంగా నవ్వుతూ అన్నాడు. చర్చ కొనసాగించడం ఇష్టం లేక అక్కడి నుంచి బయటపడ్డాను. నా మోటర్ బైక్ దగ్గరికి పోతే అది పంక్చరయి వుంది. ఇది ఎవరో ఆకతాయిల పనేనని అర్థమైంది. మెల్లగా బైకును తోసుకుంటూ బయల్దేరాను. దారి పొడవునా నన్నుద్దేశించి వ్యాఖ్యానాలు. "ఏమయివారూ, కాపీలు కొట్టీకుంటే కిరీటాలేమన్నా పెడతారేమప్పా?" "ఈయప్ప ఒక్క పొద్దు కూడా కాపీ కొట్టకుండానే పరీచ్చలన్నీ పాసయినాడంటనా?" ఎవరేమంటున్నా నన్ను కాదన్నట్టు, నాకు వినబడనట్టు వచ్చేశాను.

ఆ రోజు రాత్రి మా హెడ్ మాస్టర్ ఫోన్ చేశాడు. "ఏం భాస్కరా! పరీక్ష బాగా స్ట్రిక్ట్ గా జరుపుతున్నావంట గదా! నీ వయసులో ఆవేశాన్ని నేనర్థం చేసుకోగలనయ్యా. కానీ కొన్ని ప్రాక్టికల్ ఇబ్బందులు కూడా మనం గుర్తుంచుకోవాలయ్యా. ఉద్యోగాలు చేయాలంటే కాస్త పట్టువిడుపులుండాలి. కొంచెం మన పిల్లల పరిస్థితి కూడా గమనంలో పెట్టుకో." తను చెప్పాలనుకున్నది చెప్పి ఫోన్ పెట్టేసాడు. నేను ఫోన్ పట్టుకుని అచేతనంగా నిలబడిపోయాను. ఆరోజంతా ఇదే ఆలోచన. "ఏం చేయాలి?" ఆలోచనలతో నిద్ర పట్టలేదు. "ఇది ఇలాగే కొనసాగుతూ పోవల్సిందేనా? ఏం చేయలేమా?" చివరికో నిర్ణయానికొచ్చి హెడ్మాస్టర్ గారికి ఫోన్ చేశాను. "సార్, ఇందాక మీరు నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండానే ఫోన్ పెట్టేశారు. మన పిల్లలకు మేము పాసయ్యేందుకు బాగా తర్ఫీదు ఇచ్చాము. మీరు ఇక్కడ ఉండటం లేదు కాబట్టి మీకు తెలియకపోవచ్చు కానీ, నేను, సైన్స్ సారు, ఇంగ్లీష్ మేడం రోజూ సాయంత్రాలు పిల్లలను దగ్గర కూచోబెట్టుకొని నేర్పించాము. కాబట్టి వాళ్ళు ఎలాంటి అడ్డదారులు తొక్కాల్సిన అవసరం లేదు. పాత పద్ధతులకు అలవాటు పడి ఎవరైనా చదవకుండా పరీక్షలకు పోతే ఫెయిల్ అయితే కానివ్వండి. వచ్చే సంవత్సరానికి దారిలో పడతారు. ఇలాగే తప్పుడు పద్ధతుల్లో పరీక్షలు రాసి పాసయిన వాళ్ళతో నిండిన దేశం ఎలా తయారవుతుందో ఒక్కసారి ఆలోచించండి. ఈ ఏడాది ఏదోరకంగా పాసయితే ఇప్పుడు సంతోష పడొచ్చు, కానీ చదివి బాగుపడితే జీవితాంతం మనల్ని గుర్తు పెట్టుకుంటారు. నేను నా పద్ధతి లోనే ఇన్విజిలేషన్ బాధ్యతలు నిర్వహిస్తాను. ఏం చేయాలనుకుంటే అది చేయనివ్వండి." సూటిగా, స్పష్టంగా విషయం చెప్పి ఫోన్ పెట్టేశాను.

✦

మరో రైతు కథ

అన్యాయాన్ని ఎదుర్కోవాలంటే వయస్సుతో, డబ్బుతో సంబంధం లేదు. మనలో గెలవాలనే కసి, ఆత్మస్థైర్యం ఉంటే చాలని నిరూపించాడు చైనాకు చెందిన 60 ఏళ్ల వాంగ్. తను చదివింది మూడో తరగతైనా న్యాయ పోరాటం కోసం ఏకంగా ఆరేళ్లపాటు న్యాయశాస్త్ర పుస్తకాలను తిరగేసి ఒక పెద్ద సంస్థతోనే ఢీకొని గెలిచాడు.

చైనాలోని హెలాంగ్జియాంగ్ ప్రావిన్స్‌కు చెందిన యుసుతాన్ గ్రామవాసి వాంగ్ తన జీవితంలో 2001 సంవత్సరాన్ని మరచిపోలేడు. ఆ గ్రామానికి పక్కనే ఓ రసాయన ఫ్యాక్టరీనీ పెట్టారు. దానివల్ల చుట్టుపక్కల పొలాల్లో, గ్రామాల్లో కాలుష్యం కోరలు చాచింది. ఒకసారి వచ్చిన వరద ముంపుకు తమ ఇళ్లన్నీ విష వ్యర్థాలతో నిండి పోయాయి. ఇది ఫ్యాక్టరీ వల్లే జరిగిందని గ్రహించిన వాంగ్ అక్కడి నుంచి ఫ్యాక్టరీని తరలించాలని కికిహర్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ బ్యూరోకు, అధికారులకు లేఖ పంపాడు. ఆ విషయంపై సాక్ష్యం చెప్పమని గ్రామస్తులను ఎన్నిసార్లు కోరినా పెద్ద సంస్థ అని ఎవరూ ముందుకు రాలేదు. కానీ ఈ విషయాన్ని తను మాత్రం వదిలిపెట్టదలచుకోలేదు. దీనికోసం పోరాడాలంటే ఒక లాయర్‌ను పెట్టుకోవాలి. కానీ వారి దగ్గర అంత స్థోమత లేదు. ఎలాగా అని ఆలోచించి తనే లా చదవాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు ఆయన వయసు 50 పైబడే. కానీ పుస్తకాలు కొనాలంటే డబ్బు అవసరం. ఎలా చేయాలని ఆలోచించగా ఒక ఉపాయం తట్టింది. రోజూ పుస్తకాల షాపు దగ్గరకెళ్లి అక్కడ కూర్చునే పుస్తకాలు చదువుకునేవాడు. ప్రతి రోజూ మొక్కజొన్నలను షాపు యజమానికి బహుమతిగా ఇచ్చేవాడు. ఎక్కువ పదాలు తెలియనందున డిక్షనరీలో చూసి నేర్చుకునేవాడు. ఇలా ఏకంగా ఆరేళ్లు చదివి కోర్టులో సాక్ష్యానికి ఏమి అవసరమో తెలుసుకున్నాడు. ఎట్టకేలకు 2007లో రసాయన కంపెనీపై కేసు వేశాడు. దీనికి గ్రామస్తులందరినీ కలుపుకున్నాడు. వీరి సహాయంగా న్యాయ సలహాలివ్వడానికి ఒక సంస్థ ముందుకొచ్చింది. అయితే కేసు ట్రైలుకు వచ్చేసరికి 2015 అయింది. దీర్ఘకాలమైనా చిట్టచివరికి వాంగ్ చేతిలో ఓటమి చవి చూడక తప్ప లేదు కెమికల్ కంపెనీకి. అంతేగాక 8 లక్షల 20 వేల యువాన్లను నష్టపరిహారంగా కట్టమని కోర్టు చెప్పింది. 16 సంవత్సరాల నుంచి పాడైపోయిన 70 ఎకరాల భూమిలో 20 వేల టన్నుల విష వ్యర్థాలున్నట్లు తేలింది. పక్కనున్న సరస్సు కూడా ఫ్యాక్టరీ దెబ్బకు కలుషితమైంది. కానీ ప్రస్తుతం కెహువా సంస్థ ఈ తీర్పుపై అప్పీలు దాఖలు చేసుకుంది. దీనికి వాంగ్‌తోబాటు మిగతా 55 కుటుంబాల వారు పై కోర్టులోనైనా గెలుపు మాదే.. మా పోరాటం ఆగదంటున్నారు.

✦

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

నక్షత్ర వీధిలో వైభవమేదీ?

ప్రస్తుత వ్యాపార ప్రపంచంలో సైన్స్‌కీ సూడో సైన్స్‌కూ మధ్య ఉన్న విభజన రేఖను చెరిపేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సైన్స్ మీద ఆసక్తితో ఉన్నవారిని కూడా సూడో సైన్స్ దిశగా లాక్కెళ్లే పరిస్థితి కన్పిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చిన 'నక్షత్ర వైభవం' అనే ఈ పుస్తకం ఆ రెండింటికీ మధ్య నిలిచిపోయినట్లు స్పష్టమౌతోంది. జమ్మి కోనేటిరావు ప్రసిద్ధి చెందిన పాపులర్ సైన్స్ రచయిత. అయినప్పటికీ ఈ పుస్తకంలో మాత్రం నక్షత్రాల గురించి అంతా పైపైనే చెప్పి వదిలేసారనిపిస్తోంది. ఎనభై పేజీలు దాటని ఈ పుస్తకంలో 131 అంశాల గురించి ప్రస్తావించినా వాటి గురించి వివరణ మాత్రం పెద్దగా లేదు. కొన్ని అంశాలు కేవలం ఒక వాక్యానికి మాత్రమే పరిమితమైపోవడం చదువరుల ఆసక్తికి ఫుల్‌స్టాప్ పెట్టేస్తోంది. చాలా అంశాల గురించి చెప్పాలనుకుని దేన్నీ పూర్తిగా చెప్పలేక పోవడం ఈ పుస్తకంలోని ప్రత్యేకత. "మానవుడు ప్రకృతిలోని అంశమే " అనే అంశంతో మొదలై "కాంతి లక్షణం" అనే అంశంతో ముగించారు. మధ్యలో "స్టోన్‌హెంజ్, ఈజిప్టు పిరమిడ్లు, చాకో కెన్యాన్ సంస్కృతి, క్వాడ్రాంట్, ఆస్ట్రోలేట్, జంతర్‌మంతర్, నీహారికలు, నక్షత్రాలు, గ్రహాల పుట్టుక, క్వేసార్‌లు, నక్షత్ర పుంజాలు" వంటివాటిపై ప్రస్తావనలున్నాయి. కాగా సామాన్య జనానికి నక్షత్ర విజ్ఞానం అందించే పుస్తకంగా దీనిని ప్రచురించినా కేవలం కవర్‌పేజీ మీద తప్పా ఎక్కడ కూడా ఎటువంటి చిత్రాలు ఇందులో లేవు. కవర్‌పేజీ చూసి, పుస్తకం పేరు, రచయిత పేరు చూసి ఎంతో ఆసక్తిగా లోపలికి వెళ్లే పాఠకులు ఉసూరుమనక తప్పదు. నక్షత్రాలు, అంతరిక్షంలోని అంశాలకు సంబంధించి ఆయా పదాలను వివరించే పుస్తకం అనుకున్నా అది కూడా సమగ్రంగా లేకపోవడం విశేషం. శరవేగంగా విస్తరిస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ఫలితంగా విజ్ఞాన శాస్త్రం అంటే అందరికీ ఎంతో ఆసక్తి కలిగిస్తున్న ఈ తరుణంలో ఇలాంటి పుస్తకాన్ని ఎలా ప్రచురించారో ప్రచురణ కర్తలకే తెలియాలి. ఏ కోణంలో చూసినా పాఠకులకు నిరాశ కలిగించే పుస్తకమిది.



పుస్తకం పేరు: నక్షత్ర వైభవం
రచయిత: జమ్మి కోనేటిరావు
పేజీలు: 78, **ధర:** 60రూ.
ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్,
గిరిప్రసాద్ భవన్,
బండ్లగూడ (నాగోల్)
హైదరాబాద్- 500068

\- బెందాళం క్రిష్ణారావు

తెలంగాణా కవితా గానం

పుస్తకం పేరు : కవుల తెలంగాణం(తెలంగాణ కవుల కవిత్వ పరామర్శ)
రచయిత :రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
పేజీలు :207
వెల :140/-
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్ జిఎస్ఐ పోస్ట్, బండ్లగూడ, నాగోలు, హైదరాబాద్-500068
ఫోన్ : 24224453/54

పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ మొదట నిజాంరాజు నిరంకుశ పాలనను ప్రతిఘటించింది. తర్వాత ప్రత్యేక తెలంగాణా కోసం ఉద్యమించింది. కొన్నేళ్ళు నిరంతర పోరాటం చేసి తమ కలను సాకారం చేసుకొన్నారు తెలంగాణ ప్రజలు. తెలంగాణా వచ్చిన దగ్గర నుంచి తమ సాహిత్యానికి, అమిత ప్రాధాన్యమిస్తున్నారు. ఎన్నో పుస్తకాలు ప్రచురిస్తున్నారు. ఈ సందర్భంలో వచ్చిందే శ్రీ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు రచించిన 'కవుల తెలంగాణం'.

ఈ పుస్తకంలో 17 వ్యాసాలున్నాయి. "సామాజిక జీవిత ప్రతిబింబాలు తెలంగాణా జానపద గేయాలు"లో అక్కడ భూస్వాముల హింసకు గురైన వారి అగచాట్లు, ముఖ్యంగా అక్కడి దొరల అత్యాచారానికి బలైన స్త్రీల గాథలు మన మనసును వికలం చేస్తాయి.

తెలంగాణా అనగానే మనకు కాళోజీ గుర్తుకు వస్తారు. కాళోజీ అనగానే 'నాగొడవ' గుర్తుకు వస్తుంది. కానీ ఈ పుస్తకంలో స్వాతంత్ర్యోద్యమ కవిగా కాళోజీ మనకు కనిపిస్తారు. ఆయన స్వయంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడం, ఉద్యమానికి సంబంధించిన "కవితలు రాయడం ఈ వ్యాసం చదివితే తెలుస్తుంది. నీతికి తావేది బాపు? నీ వారసుని రాజ్యంలో అడుగు తీసి అడుగేస్తే అవినీతి తప్పనిసరి" వంటి వాక్యాలు చదివినపుడు ఇంకా ఇప్పటికి కూడా ఈ పరిస్థితి మారలేదే అని మనసు సమాధానపడుతుంది.

ఇక శృంగారాన్ని, అంగారాన్ని తన కలంలో నింపి కవితా సుధలు పంచిన దాశరథి గురించి 'ధ్వజమెత్తిన ప్రజలలో' కవికి గల అభ్యుదయ భావాలు వివరిస్తారు. దాశరథి అంటే గాలిబ్ గీతాలు, తిమిరంతో సమరం వంటి కావ్యాలు సాహిత్య లోకంలో చిరపరిచితాలు. కానీ పాఠకులకు అంతగా పరిచయం లేని ఈ కావ్యంలోని అభ్యుదయ కవిత్వ ధోరణులను చక్కగా ఆవిష్కరించారు.

"మట్టి కూడా పడుండదు చచ్చినట్లు
అట్టడుగు నుంచి చిమ్ముకొస్తుంది." అని మట్టి మనుషులలో చైతన్యాన్ని రగుల్కొలిపే సి.నారాయణరెడ్డిగారి "కవిత నా చిరునామా" లోని కవితా రీతుల గురించి వివరించారు.

మూడున్నర దశాబ్దాలుగా వచన కవితా ప్రక్రియలో ఎన్నో కవితా సంపుటులు రచించిన ఎన్.గోపీ గారి గురించి, శ్రామిక దళిత జన పక్షం వహించి రాసిన కవితల గురించి 'అవ్యవస్థపై అక్షరాగ్రహం' వ్యాసంలో విపులంగా వ్యాఖ్యానించారు.

దళిత బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా కళాకారుడు మాష్టార్జీ, పాటల యుద్ధ నౌక గద్దర్, దళిత కవిత్వపు చిరునామా జూపాక సుభద్ర, విప్లవోద్యమ నేపథ్య కవయిత్రి విమల, మానవ జీవితాలలో బహుముఖ కోణాలను ఆవిష్కరించిన అఫ్సర్, ఆశారాజు, సిధారెడ్డి, కందుకూరి శ్రీరాములు, ఎన్నో దీర్ఘ కవితలను సృష్టించిన జూలూరి గౌరీశంకర్, నవీన్‌లు కవితా రచనా విశేషాలను వివరించిన ఎన్నో వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి.

వీరందరూ వచన కవితా ప్రక్రియలో తమదైన ముద్రలు వేసినవారే. ఆయా కవుల కవితా నిర్మాణ పద్ధతులను అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి ఈ వ్యాసాలు. రచయిత రాయలసీమకు చెందినవారైనా తెలంగాణా కవులను అభిమానించి వారి గురించి రాయడంలో కవులకు ప్రాంతీయ భేదాలు లేవని అర్థమవుతుంది.

\- మందరపు హైమవతి

వివరం

గడ్డకట్టిన గ్రామం

హమ్మయ్య చలికాలం అయిపోయింది. వాతావరణం తేలికపడింది. హాయిగా రాత్రింబగళ్లు తేడా లేకుండా చక్కర్లు కొట్టొచ్చు.. అని మనం అనుకుంటాం కానీ ఈ ఊరిలో అంత సీన్ ఉండదు. క్లైమేట్‌కు క్లైమ్యాక్స్ ఉండదు. మైనస్ 50 డిగ్రీలకు అటు ఇటూ ఎప్పుడూ వణుకు పుట్టించే.. సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నిలువెత్తున గడ్డకట్టించే ఉష్ణోగ్రతలతో ఉంటుందా ప్రాంతం. అక్కడ ప్రజలు ఎలాంటి ఆహారం తీసుకుంటారు.. జీవనం ఎలా కొనసాగిస్తున్నారు... ఇలా ప్రతిదీ ఆశ్చర్యపరిచే, ఆసక్తి కలిగించే విషయమే. ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రాంతాల్లో ఒకటైన రష్యన్ టండ్రా గ్రామం ఒయిమ్యాకొన్ అది. భూమిపై అత్యంత శీతల ఊరిగా పేరు కూడా ఉంది.

ఒయిమ్యాకొన్ అంటే స్థానిక తుంగుస్ భాషలో గడ్డకట్టని నది అని అర్థం. నిజమే, విచిత్రంగా ఇక్కడ నది అత్యంత శీతల వాతావరణంలోనకూ గడ్డకట్టదు. కారణం 5000 అడుగుల మందంతో గడ్డకట్టిన ఓ భారీ మంచు పలక భూగర్భజలాల్ని అదుముతుంది. అవి చిన్న చిన్న రంధ్రాలు, పగుళ్ల ద్వారా పైకి ఎగజిమ్మి నదీ ప్రవాహంలా మారతాయి. ఒత్తిడికి కింది భాగం కరిగి నీరు తయారవుతుంది. ఈ సైకిల్ వల్లే ఇక్కడ మనిషి బతికేద్దామని ఊరేసుకున్నాడు. ఊరి పేరుకు మరో అర్థం కూడా ఉంది. చలికాలంలోను చేపలు తిరుగుతుంటాయని. అదుగో తిండి ట్రబుల్ పోయింది. పుష్కలంగా చేపలు దొరకడంతో పుడ్డుకు లోటు లేదు. ఇంకేం కావాలి నీరు, తిండి అనుకుంటే వారి కష్టాన్ని తక్కువ చేసినోళ్లమే అవుతాం. సరిగా ఊపిరాడొద్దు. పవనాల కదలిక ఉండదు. మైనస్ 50 డి.గ్రీల సెంటిగ్రేడ్ సాధారణ ఉష్ణోగ్రతంటే ఇక చలికాలం ఎలా ఉంటుందో ఆలోచించాలి. అయినా అక్కడ 500 మంది జీవనం కొనసాగిస్తున్నారు.

ఒకప్పుడు రెయిన్‌డీర్‌లకి వేసవి స్థావరంగా వున్న సైబీరియన్ టండ్రాలోని ఈ ప్రాంతమే క్రమంగా పెంపకందార్లు స్థిరపడటంతో ఊరుగా తయారైంది. రెయిన్‌డీర్ తోళ్లతో ఇళ్లు కప్పుకుని చలి కాచుకునేవారు.. మొదట్లో. రష్యాలో అతి శీతల నగరంగా పిలవబడే యాకుట్స్క్ నుంచి రెండు రోజుల ప్రయాణంలో ఒయిమ్యాకొన్‌కి చేరుకోవాలి. యాకుట్స్క్ జనాభా కేవలం మూడు వేలంటే ఇక ఒయిమ్యాకొన్ జనాభా అతి తక్కువగా ఉండటం గురించి ప్రత్యేకించి మాట్లాడుకోనవసరం లేదు. అంతమంది అక్కడ మనుగడ సాగిస్తున్నారంటే అదే గొప్ప. దట్టమైన మంచు దుప్పట్లని కప్పుకున్నట్టుండే ఆ ప్రాంతంలో జనసంచారం తక్కువే. ప్రధాన దారుల్లో ఒకరిద్దరు తారసపడితే మనుషుల మధ్యే ఉన్నామనిపిస్తుంది. మందపాటి కళ్లద్దాలు, ట్రౌజర్స్‌ని ధరించి వుండే వారిని చూసి పేరుతో పలకరించడం, ఏ ఇంటోడో గుర్తించడం కష్టమే. ముఖానికి ఏ రక్షణ లేకపోతే క్షణాల్లో చలి కొరికేస్తుంది. పుండు పడి ఇన్ఫెక్షన్‌కు దారితీస్తుంది. వేసవిలోనే ఇలా ఉందంటే శీతాకాలంలో మైనస్ 67 డిగ్రీల సెంటిగ్రేడ్ పైమాటే చలి ఉండటంలో తప్పేముంది. వేడి నీళ్లను పైకి విసిరితే అవి మంచు మేఘంలా మారిపోతాయి. ఉష్ణోగ్రతలు కొలిచేందుకు సాధారణ థర్మామీటర్లు పనిచేయవు. పాదరసం కూడా గడ్డకడుతుంది. చలికి కాళ్లు, చేతులు కొంకర్లు పోవడమేకాదు లాలాజలం సైతం సూదిలా పెదాల్ని గుచ్చేస్తుంది. ఇక బయటికెళ్లే సమయంలో మంచు వర్షం కారణంగా వీళ్లు అతి సమీప వస్తువులు, మార్గాలని పోల్చడం కూడా కష్టమవుతుంది. అతి తక్కువ సమయంలో నీరు గడ్డగట్టుకు పోయే ఈ ప్రాంతంలో గృహావసరాలకి సంబంధించిన తవ్వకాలన్నీ ఇంటి బయటే చేయాలి. అందుకే ఇక్కడ టాయిలెట్లని ఇంటి బయటే నిర్మించుకుంటారు. ఇక మృతదేహాన్ని పూడ్చేందుకు సమాధుల్లో మంచు గడ్డల్ని తొలగించాల్సి వుంటుంది. ఇది ప్రయాసతో కూడిన పని అనే చెప్పాలి. సమాధి తవ్వేందుకు ముందుగా ఇక్కడ బొగ్గు, ఇంధనాల ద్వారా నిప్పు రగిలించి మంచుని కరిగిస్తారు. రెండు మూడు రోజులు కష్టపడితే గానీ అంత్యక్రియలు సాధ్యపడవు. వేడిమి గ్యారేజీల్లో మాత్రమే కార్ పార్కింగ్ చేసుకోవాలి. షెడ్డు నించి బయటికి తీశాక కార్‌ని మధ్యలో ఆపాల్సి వస్తే ఇంజిన్ మాత్రం ఆన్‌లోనే వుంచాలి.

ఎందుకంటే స్టార్ట్ అనే పదానికి అక్కడ అవకాశం ఉండదు. ఒక్కసారి ఇంజిన్ ఆగిందంటే గ్రీజు అంతా గడ్డకట్టుకుపోతుంది. బ్లోటార్చ్‌లతో మండించి కరిగిస్తూ దాన్ని స్టార్ట్ చేయడానికి కొన్ని గంటలే పడుతుంది మరి. ఎక్కువగా చిన్నసైజుండే గుర్రాలను రవాణాకు ఉపయోగిస్తారు. ఆ ప్రాంతానికి చలికాలం వచ్చిందంటే విమానాలూ చేరుకోవు. ఘనీభవించిన నేల కారణంగా పంటలు పండే అవకాశం లేకపోవడంతో సూప్, మాంసం అక్కడి ప్రజల ప్రధాన ఆహారంగా వుంటుంది. చల్లటి ఆహార పదార్థాలతోపాటు గడ్డకట్టిన ఆర్కిటిక్ చేపలు, గుర్రం కాలేయంతోపాటు తెల్లసాల్మన్ చేపలని ఇష్టంగా లాగిస్తారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఈ ఆహారం తోడ్పడుతుందనేది వాళ్ల నమ్మకం. ఇక్కడ వేసవి ఉష్ణోగ్రతలు అరుదుగా మైనస్ 43 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతాయి. అది పండుగ రోజే వారికి. హయాక్, క్యోర్చెక్ అనే పానీయాలతో, స్ట్రోగానినా అనే ఒకలాంటి ఊరబెట్టిన చేపల వంటకంతో పండుగ చేసుకుంటారు. ఇవి ఆవుపాలు, గుర్రం కొవ్వు వంటి వాటితో ఉండటం, స్థానిక అడవి రేగులతో కలిపి తీసుకోవడంతోపాటు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా అందడంతో చాలా ఆరోగ్యంగా ఉంటారు స్థానికులు. వందేళ్లు పైబడి హాయిగా బతికేసేవారి సంఖ్య ఎక్కువే. ఈ వంటకాలు దక్షిణ ప్రాంతాల్లో దొరకవు. తయారుచేయలేరు. అంత ప్రత్యేకమివి.



ఎగ్ స్ప్రింగ్ రోల్స్

కావాల్సిన పదార్థాలు

గుడ్ల తెల్లసొన-అరకప్పు

క్యారెట్-1

క్యాబేజీ-పావుకేజీ

బీన్స్-50గ్రాములు

సోయాసాస్-1 టేబుల్ స్పూన్

అజినమోటో- పావుటీ స్పూను

మిరియాల పొడి-చిటికెడు

ఉప్పు-రుచికి తగినంత

కవరింగ్ కోసం

మైదా-పావు కేజీ

గుడ్డు-1

నూనె- వేగించడానికి సరిపడా

తయారీ విధానం

ముందుగా స్పూను నూనెలో తెల్ల సొన వేసి పొరటులా చేసుకోవాలి. తర్వాత కొద్దిగా నీటిలో కూరగాయలను సగం వరకు ఉడికించి నీరు వడగట్టి గుడ్డు పొరటు, అజినమోటో, సోయాసాస్, మిరియాలపొడి, ఉప్పును కలపాలి(ఈ మిశ్రమం ముద్దలా కాకుండా పొడిగా ఉండాలి). తర్వాత మైదాని చపాతీ పిండిలా కలిపి పూరీల్లా వత్తుకొని మధ్యలో తగినంత మిశ్రమం పెట్టి రోల్ చేసి రెండు వైపులా మడవాలి. అంచుల్లో గుడ్డు సొన పూసి పది నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత వాటిని నూనెలో దోరగా వేగించాలి. వీటిని టమోటా సాస్‌తో కలిపి తింటే చాలా రుచిగా ఉంటాయి.

ఎగ్ క్యాప్సికం

కావాల్సిన పదార్థాలు

క్యాప్సికం-2

నూనె-2 టేబుల్ స్పూన్లు

టమోటా-1

గుడ్లు-2

మిరియాలపొడి-పావు టీ స్పూను

ఉప్పు-రుచికి తగినంత

తయారీ విధానం

ముందుగా చివర్లు తొలగించిన క్యాప్సికం, టమోటాను దళసరి చక్రాల్లా కట్ చేసి గింజలు తీయాలి. తర్వాత ఒక గిన్నెలో మిరియాలపొడి, ఉప్పు, గుడ్లు వేసి గిలకొట్టి పెట్టుకోవాలి. తర్వాత పెనంపై నూనె వేసి క్యాప్సికంను పెట్టి మధ్యలో టమోటా ముక్కలు పెట్టి మధ్యలోనున్న ఖాళీలను ముందుగా సిద్ధం చేసుకున్న గుడ్డు సొనతో నింపాలి. దానిని 3 నిమిషాలు ఉంచి తీసెయ్యాలి. దానిని బ్రెడ్ స్లయిస్ మధ్యన సాండ్‌విచ్‌లా పెట్టుకుని తినడానికి పిల్లలతో పాటు, పెద్దలు కూడా ఇష్టపడతారు.



ఎగ్ రోల్స్

కావాల్సిన పదార్థాలు

మైదా-1కప్పు

నీళ్లు, ఉప్పు- తగినంత

కోడిగుడ్లు-2

ఉల్లిపాయ-1(సన్నగా తరిగి)

కీర దోసకాయ-1(సన్నగా నిలువుగా)

పచ్చిమిర్చి-2(సన్నగా తరిగి)

నూనె-వేగించడానికి సరిపడా

ఉప్పు-రుచికి సరిపడా

టొమాటో సాస్-కొద్దిగా

తయారీ విధానం

ముందుగా మైదాపిండిలో నీళ్లు పోసి ముద్దలా కలిపి పరాఠాలు చేయాలి. తర్వాత ఒక గిన్నెలో కోడిగుడ్డును పగుల కొట్టి దానిలో చిటికెడు ఉప్పు కలపాలి. తర్వాత పాన్‌లో టేబుల్ స్పూన్ నూనె వేడి చేసి అందులో కోడిగుడ్డు మిశ్రమం వేసి పరాఠా ఎంత సైజులో ఉంటే ఆ సైజులో వచ్చే విధంగా ఆమ్లెట్ వేయాలి. ఆమ్లెట్ సగం ఉడికిన తర్వాత పరాఠాను దానిమీద పెట్టి రెండు నిమిషాలపాటు ఉడికించాలి. తరువాత పరాఠాను తిప్పి కాసేపు ఉంచి బయటకు తీయాలి. ఆమ్లెట్ ఉన్నవైపు పైకి ఉంచి అందులో కీర దోసకాయ, పచ్చి మిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వాటిపైన టొమాటో సాస్ వేసి రోల్ చేయాలి. దానిపైన నిమ్మరసం చల్లుకుని తింటే యమ్మీ యమ్మీగా ఉంటుంది.

ఏమిటది?

ఈ చిన్నోడి
ఒంటినిండా
నార బట్టలే. ఇంతకీ
ఏమిటది?

జ: టెంకాయ



కనిపెట్టండి

అగ్గిపుల్లలతో చేసిన ఈ చతురస్రంలో ఒక్క పుల్లని కదిలిస్తే మొత్తం మూడు చతురస్రాలు ఏర్పడతాయి. అదెలాగో మీరే కనిపెట్టండి.





ఏ నీడ ఎవరిది

పిల్లలూ! ఇక్కడ కొన్ని చెట్ల కొమ్మలు వాటి కింద కొన్ని నీడలు ఉన్నాయి. ఏ కొమ్మ నీడ ఎక్కడుందో గుర్తించి వాటిని జతచేయండి.





లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్
నేను బాలీవుడ్
స్టార్‌ని! ఇది నా
చిన్ననాటి ఫోటో
ఇంతకీ నేనెవరో
చెప్పండి?

జ: సల్మాన్ ఖాన్

పదాలు గుర్తించండి

ఇక్కడ కొన్ని సముద్ర జీవాలు వాటి పేర్లని ఇచ్చాం. అయితే వాటి ఇంగ్లిష్ పేర్లలో ఒకటి రెండు అక్షరాలు మిస్ అయ్యాయి. బొమ్మల ఆధారంగా ఆ అక్షరాలను కనిపెట్టి ఖాళీల్లో రాసేస్తే ఆ పదం పూర్తవుతుంది. ప్రయత్నించండి!

sh_rk	cr_b
j_llyf_sh	d_lph_n
wh_l_	st_rf_sh
_ct_p_s	l_bst_r

జ: shark, crab, jellyfish, dolphin, whale, starfish, octopus, labstar

బొమ్మలు పూరించండి



పిల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా ఓ అబ్బాయి బొమ్మని సగం గీసి ఉంచాడు. మీరు మిగిలిన భాగాన్ని జాగ్రత్తగా పూర్తిచేయండే!

తేడాలు గుర్తించండి

చింటూ, బంటి కలిసి ఈ మధ్యే పిక్నిక్‌కి వెళ్లారు. అప్పుడు వాళ్లు దిగిన ఈ రెండు ఫోటోల్లో మొత్తం ఏడు తేడాలు ఉన్నాయి. వాటిని మీరు గుర్తించి సున్నాచుట్టేయండి.



తరాహ్ సాహసం

పిల్లలూ! మీరు సాహసబాలల గురించి చదివే ఉంటారు... మరి తొమ్మిదేళ్ల తరాహ్ పిజు గురించి మీకు తెలుసా??

అరుణాచల్ ప్రదేశ్‌లోని నిర్జులి ప్రాంతంలో ఆల్ఫాబెట్ పబ్లిక్ స్కూల్‌లో నాలుగోతరగతి చదువుతోంది తార్హ్. పస్సన్గ్ మేరీ, తార్హ్ చారు తన బెస్ట్ ఫ్రెండ్స్. రోజూ ఈ ముగ్గురూ కలిసి బడికెళ్లేవారు. మార్గ మధ్యలో నహర్లాగున్ వద్ద వుండే పచిన్ నదిని వీళ్లు దాటాల్సి వుంది. అయితే 2016 మే 19న పచిన్ నదిలో కల్లోలం మొదలయింది. అప్పటికే బడికి బయల్దేరిన ముగ్గురిలో మేరీ, చారు ఇద్దరూ ముందుగా నదిపై వుండే వంతెనని దాటే ప్రయత్నం చేస్తున్నారు. వేగంగా వున్న నీటి ప్రవాహం కారణంగా ఇద్దరూ నీళ్లలోకి కొట్టుకొని పోతుండటాన్ని గమనించింది పిజు. వెంటనే ఇద్దరినీ పట్టుకుని బలంగా పైకి లాగేందుకు ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలో వాళ్లిద్దరూ రక్షించబడ్డా అలల వేగానికి నదిలోకి కొట్టుకుపోయిన పీజు ప్రాణాలు కోల్పోయింది. తను ప్రదర్శించిన ధైర్యసాహసానికిగాను తన మరణానంతరం భారత ప్రభుత్వం జాతీయ సాహసబాలలకి అందించే అత్యుత్తమ పురస్కారం భారత్ ప్రకటించింది. ✦

పదవికాసం - 52

కూర్పు: రావెళ్ల

ఆధారాలు

అడ్డం

1. కడకు, చివరికి (3)
3. కొట్లాట (3)
7. రేకుపాత్ర (2)
8. పాలిపోవడం (3)
9. యంత్రం (2)
13. పగబట్టు (4)
14. పెద్దకేక (4)
16. అటునుండి భాగం (2)
17. ఎక్కువ (3)
18. చెరువు (2)
21. అభినయం (3)
22. నుడికారం (3)

✿	1	2		✿	3	4		✿
5	✿		✿	6	✿		✿	✿
7		✿	8			✿	9	10
	✿	11	✿		✿	12	✿	
13				✿	14			
	✿		✿	15	✿		✿	
16		✿	17			✿	18	
✿	✿	19	✿		✿	20	✿	
✿	21			✿	22			✿

నిలువు

2. తీరం(2)
4. రాత్రిపూట కాపలా తిరగటం (2)
5. తాను దూర సందు లేదు... ఇదో సామెత (6)
6. ఉప్పు (3)
10. పోలీసు జవాను (6)
11. బాలుడు (3)
12. సంపద (3)
15. రక్తము (3)
19. చెట్టుపై బెరడు(2)
20. తిరగబడ్డ పరిష్కారం (2)

సుడోకు

6				3			5	
	9		4			2		
	2	3		7	8			6
4					5	1	7	9
7		6						4
			3					
	8	2						
	7				2	5		
	6	1		8		4		

గతవారం జవాబులు

5	8	3	1	9	4	2	7	6
9	6	1	5	7	2	4	3	8
2	4	7	6	8	3	5	9	1
4	9	5	7	2	1	6	8	3
1	2	6	3	4	8	7	5	9
3	7	8	9	5	6	1	2	4
6	1	9	2	3	5	8	4	7
8	3	2	4	1	7	9	6	5
7	5	4	8	6	9	3	1	2

✿	1 ఆ	2 మ	ని	✿	3 ఆ	4 వే	శం	✿
5 ప	✿	బ్బు	✿	6 బె	✿	రు	✿	✿
7 లు	లి	✿	8 మ్మ	త్రి	క	✿	9 పా	10 శం
చ	✿	11 రా	✿	క	✿	12 వా	✿	క
13 న	జ	రా	న	✿	14 చే	గు	వే	రా
జే	✿	జు	✿	15 త	✿	డు	✿	భ
16 యు	క్తి	✿	17 భూ	ప	తి	✿	18 సా	ర
✿	✿	19 ఉ	✿	తి	✿	20 పా	✿	ణం
✿	21 అ	బ్బు	రం	✿	22 ఏ	కం	గా	✿

ఖర్జూరం





కుంకుమ పువ్వు

క్రాన్‌బెర్రి

వెనీలా

అవి ఇవేనా..!

కాఫీ ఘుమఘుమలు.. వెనీలా రుచులు... కుంకుమ పువ్వు రంగు కలబోతలు... బాదం, పిస్తా, జీడి పప్పు చిలకరింతలు... మిరియాల ఘాటు.. అవకాడో నూనె కోమలత్వం ఇవన్నీ కూడా పాకశాస్త్రాన్ని తిరగరాశాయి. పూర్తిగా తయారయ్యాక వీటన్నింటినీ చూసే ఉంటారు కానీ అవన్నీ చెట్టు మీదే మొక్కలానే ఉంటే ఎలా కనిపిస్తాయో తెలుసా! అవి కూడా పక్వానికి దగ్గరలో ఉన్నపుడు. కాఫీ గింజలు వీటి నుంచే చేస్తారా అని ఆశ్చర్యమేస్తుంది. ఇది వెనీలా ఫ్లేవర్‌ను ఇస్తుందా అనిపిస్తుంది. జీడిపప్పు ఇదేనా అని సందేహం కలుగుతుంది. అందుకే ఈ చిత్రాలను ఇచ్చాం. తేరిపారా చూసి అవునా అనేసుకోండి. ఎక్కడైనా దగ్గరలో ఇలాంటివి కనిపిస్తే కనిపెట్టేశామని మురిసిపోండి.

మిరియాలు

కాఫీ

జీడిపప్పు



పిస్తా

చిన్నబుచ్చుకోకే ట్రంపన్నా!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలు, విధానాలతో విసిగెత్తి 'ఇట్టా చెబుతుండమని ఏం అనుకోకె.. సిన్నబుచ్చుకోకె ట్రంపన్నా..! జర సోచాయించి నిర్ణయాలు తీసుకోవె..' అన్నట్టున్నాయి కదా ఈ సిత్రాలు. ఇవంతా నెటిజన్ల ఎడిటింగ్ చిత్ర విచిత్రాలు. ఎలా చెబితే ట్రంప్ చెవికెక్కుతుందని ఆలోచించి ఆలోచించి... ఇలాగైనా కంటికెక్కుతుందని అర్థమైందేమో... ట్రంప్ ఇమేజీ సైజు బాగా తగ్గించేశారు. మరీ బుడ్డోడిలా... మార్చేశారు. ప్రపంచ పెద్దల దగ్గర నుంచి సొంత మనుషుల వరకు అందరి కన్నా చిన్నోణ్ని చేసేశారు. ట్రంప్ బుద్ధికి,.. చేష్టలకు కొలతలేసేశారు. జుత్తు చెదిరిపోయినట్టు... దవడ ఉబ్బినట్టు తీసిన చిత్రాలకే కస్సుబుస్సుమన్న ట్రంప్ ఈ చిత్రాల మీద ఇంకెంత అసహనం ప్రదర్శిస్తాడో. పోన్లే ఇలాగైనా ఆయనగారి అసహనం ముస్లిం దేశాలు, పరజాతీయులు, వలసదార్ల మీద నుంచి కాసేపు బ్రేక్ తీసుకుంటుందేమో.





Check List

Book Number	KNSR02B158	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	g.radhya	Pages	29